Reg. No. 1118. 315880 విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Friday, 24-12-1943 No. 223

ఉత్తరవిశాఖజిల్లా దుస్థితిని తొలగింప పూనుకోవలెను

ధనసహాయానికై సర్ విజయాగారి విజ్ఞప్తి

అన్నిరాష్ట్రములందలి దయార్ద్రహృదయులు, తుఫానువల్ల నష్టపడిన ఉ. వి. జిల్లా పౌరులదుస్థితిని తొలగింప విరివిగ విరాళముల నొసగవలెనని కోరుచు ఆంధ్రమహాసభ అధ్యక్షులు సర్ విజయాగారు ఈక్రిందివిజ్ఞప్తి ప్రకటించుచున్నారు:—

ఉత్తర విశాఖజిల్లాలో నిటీవల వచ్చిన తుఫానువల్ల కలిగిన నష్టము ఆపారము. కోతకు సిద్ధముగానున్న వరిపైరు పూర్తిగా నాశమయ్యెను. అనేకవందల గ్రామములలో యిండ్లు గడిసెలు నేలమట్ట మగుటచేత వేల కొలదిప్రజలు తినుటకు తిండి, నివసించుటకు ఇండ్లు లేక అల్లాడవలసివచ్చుచున్నది. ఈ విపత్తు దైవకృతమేయైనను, లక్షలకొలది ప్రజలకు కలిగిన ఈ మహాకష్టమును కొంత వరకైన నష్టగ్గించుట మానవుల ధర్మము. ప్రజలు సానుభూతి జూపుచో ఈ కష్టము చాలవరకు తగ్గ అవకాశ ముండును.

కనీసం లక్షకుటుంబములకు నష్టము

శ్రీకాకుళ ప్రాంతమున నాశమైన పొలములను, తోపులను చేటి ఉదయము చూచి నప్పుడు కాసుండె నీరైపోయినది. గొప్ప భవనములు బొమ్మరిండ్లవలె కొట్టుకొని పోయినవి. మహావృక్షములు, సమూలముగా పెకలింపబడినవి. ధాన్యపుకొట్లు, పశువుల కొట్టములు మున్నగునవి నేలకూలినవి. కనీసము ఒకలక్ష ప్రజలకు నివసించుట కిండ్లు లేకుండా పోయినవి. ప్రకృతివిలయతాండవమువల్ల కొన్ని గంటలలో వందలకొలది మైళ్లపర్యంతము విస్తరించియున్న సుక్షేత్రమగు పొలములయందలి పైరు నాశమైనది.

సహాయమునకు విజ్ఞప్తి

ఆంధ్ర, ఆంధ్రేతర భేదములు లేక అందరూ సహాయముచేసినగాని ఆకలిబాధచే నలమటించుచున్న లక్షలాదిప్రజలకు తగు విధముగా సహాయముచేయ వీలు లేదు. ఆకలిబాధ తొలగించుపట్టున విభేదము లేమియు నుండరాదు. తినుటకు తిండి, నివసించుటకు యిండ్లు లేక కష్టపడుచున్నదీనులకు భారతదేశప్రజలందరు సహాయము చేయవలెనని యిందుమూలకముగా కోరుచున్నాను. చికాకోలుజిల్లాలో రిలీఫ్ కమిటీవారు ఈ దీనులకు ప్రశస్తసేవ చేయుచున్నారు. కాని యావన్మంది ప్రజలు ఉదారభావముతో సహాయము చేసినగాని యింత గొప్ప కార్యమును జయప్రదముగా నిర్వహించుట కష్టము. ఇందుకై నేను 1,116 రూ సమర్పించుకొనుట మాత్రము గాక, రాయలసీమ నిధిలో మిగిలియున్న ద్రవ్యము నుండి 4 వేల రూపాయలు సంగవలెనని ఆంధ్రమహాసభస్థాయిసంఘమువారికి సలహా నిచ్చితిని. వారట్లుచేసిరి. ఇది సముద్రంలో కాకి రెట్టవంటిదని నే నెరుంగుదును. ఈ దీనులకు చేయవలసిన సహాయము అపారము. ఎంత స్వల్ప మొత్త మొసంగినను కృతజ్ఞతతో నంగీకరించి పత్రికలలో దాతలపేర్లు ప్రకటించెదము.

విరాళాలు ఎప్పటికి పంపవలెను

ఇందుకై పంపువిరాళముల నందుకొని, దాతలపేర్లు ప్రకటించుటకు ఆంధ్రపత్రికా సంపాదకులు ఉదారభావముతో నంగీకరించిరి. దాతలు ద్రవ్యమును ఆంధ్రపత్రికకు గాని, చికాకోలు డివిజను రిలీఫ్‌కమిటీ కోశాధిపతికిగాని నాకుగాని పంపవచ్చును. తాము పంపు పైకమును వినియోగింపవలసిన విధముగూడ దాతలు సూచింపవచ్చును. దాతలపేర్లు ప్రకటించుట మాత్రమే గాక, దరిమిలాను రసీదులు గూడ పంపెదము.

పత్రికారచయితల యోగ్యతలు

సత్య ధర్మనిరతి ప్రధానము

బ్రెల్వీగారి ఉద్బోధము

బొంబాయి, డిశంబరు 22:—

అ. భా. పత్రికా సంపాదకుల సభాధ్యక్షుడుగా నెన్నుకొనబడిన బ్రెల్వీగారి సభినందించుటకు బొంబాయి నగరమునందలి పత్రికా రచయితలు సన్మానసభ గావించిరి. ఈ సభ 'జర్నలిస్టు' పత్రిక యాజమాన్యమున జరిగెను. హరేంద్రనాథ్ ఛటోపాధ్యాయగారు అధ్యక్షత వహించిరి.

సభలో గావింపబడిన ఉపన్యాసములకు ప్రత్యుత్తర మొసంగుచు, తనకు కలిగిన ఈ యవకాశమును భారతపత్రికల అభివృద్ధికిని, పత్రికలలో పనిచేయువారి అభివృద్ధికిని తాను ఉపయోగించునని బ్రెల్వీగారు వాగ్దానము గావించిరి. పత్రికా నిర్వహణము నేర్పుటకు జర్నలిస్టు అసోసియేషనులు కళాశాలల నేర్పరుపవలె నని ఉపన్యాసకులు గావించిన సూచన విషయమై ప్రస్తావించుచు పత్రికా కార్యాలయమే జర్నలిజము నేర్పు ఉత్తమ విద్యాపీఠమని ఆయన నుడివెను. 'ఈ వృత్తిలోనికి ప్రవేశించువారికి కనీస యోగ్యతలను నిర్ణయింపవలసి యున్నది. దేశమును కలవరపరుచుచున్న వివిధ సమస్యల విషయమై పత్రికా రచయితలకు నిశ్చితాభిప్రాయము లుండవలెను. పత్రికా రచయితల కుండవలసిన ఉత్తమగుణములలో న్యాయము, సత్యము ప్రధానమైనవి. పత్రికా రచయిత ప్రపంచపరిస్థితులను బాగుపరుప కృతనిశ్చయుడైయున్న సంస్కర్తగా నుండవలెను, అని బ్రెల్వీగారుద్బోధించిరి.

న్యూయార్కులో ముగ్గురు ఆడపిల్లల అరెస్టు

న్యూయార్కు, డిశంబరు 23:—

భారత క్షామబాధితుల ఎడ సానుభూతి సూచకంగా న్యూయార్కులోని బ్రిటిషు రాయబారి కార్యాలయంవద్ద ముగ్గురు ఆడపిల్లలు పికెటింగ్ చేస్తూండగా పట్టుకు తీసికెళ్లారు.

కోర్టులో వాళ్లను హాజరుపరచగా తామ 'ఎంగ్ సీపిల్స్ సోషలిస్టులీగు' చెందిన వాళ్లమని చెప్పారు. కోర్టువారు వాళ్లు అక్రమంగా వర్తించినేరం చేశారని నిర్ధారణ చేశారు. ఎక్కడో వున్న ఇండియా కష్టాల కోసం సానుభూతి చెల్లడించకపోతే రెడ్ క్రాస్ సంస్థవంటి దాంట్లో చేరి యుద్ధయత్నాల్లో తోడ్పడరాదాఅని మేజస్ట్రేటు మందలించాడు.

న్యూయార్కులో ఇండియా బ్రేడు కమిషనరు

న్యూఢిల్లీ, డిశంబరు 23:—

శ్రీ ఎస్. కే. కర్వాలని ఐ. సి. ఎస్. గారిని న్యూయార్కులో ఇండియాబ్రేడు కమిషనరుగా నియమించినట్లు యిక్కడ తెలుస్తున్నది. ఇండియాకు తిరిగివచ్చుచున్న శ్రీ హెచ్. ఎస్. మలిక్ గారికి బదులు వారు పని చూస్తారు.

మీ శరీరమును మిసమిసలాడునట్లుంచుకొనుడు...

పియర్సు సౌందర్యవికాస రహస్యము సర్వసాధారణమైనదే. మీ చర్మాన్ని మృదు మొనర్చి మృదులపరచి, బలపర్చును. పియర్సు యొక్క పుష్కలమైన నురుగు మీ రోమ కూపాలలోకి చొచ్చుకుని, వాటిలోని కల్మషాన్నంతా పోగొట్టును. అందులో కలసిన గ్లిసరిన్ మీ శరీరానికి హాయిగొలిపి, సూక్ష్మమైన పరుళ్లను పోగొట్టును. చర్మానికి క్రొత్త అందమును, మృదుత్వమును చేకూర్చును. అటుపైన పియర్సు, మనోహరమైన సువాసనను, చలువదనాన్ని కలిగించును.

పియర్సు సబ్బు



TC. 29-168 A. & F. PEARS LIMITED, ISLEWORTH, ENGLAND

టెహరానులో మార్షలు స్టాలినుకు చర్చిలు సత్కారం

టెహరాను సమావేశం సందర్భమున మార్షలు స్టాలినుకు ప్రధాని చర్చిలు 'స్టాలిను గ్రాడు కత్తి' యొసగి సత్కరించెను. ఆ కత్తిని మార్షలు వర్షిలావుగారు రూజ్‌వెల్టుకు చూపుచున్నారు.

బెంగాలుగవర్నరుగ రిచర్డుకాసే నియామకం

ఆస్ట్రేలియా పౌరునకు ఇండియా రాష్ట్ర గవర్నరు ఉద్యోగము

కలకత్తా, డిశంబరు 24:—

మధ్యప్రాచ్యంలో బ్రిటిషు మంత్రిగావుంటున్న రిచర్డు గార్డినర్ కాసే బెంగాల్ గవర్నరుగా నియమించబడినట్లు అధికారప్రకటన గావింపబడినది.

యుద్ధమంత్రిమండలి సభ్యుని హోదా కలిగిన వ్యక్తిని బెంగాల్ గవర్నరుగా నియామకం చేయడం వంగరాష్ట్రి పరిస్థితి విషయమై బ్రిటిషుప్రభుత్వానికి కల ఆందోళనను సూచిస్తున్నదని న్యూఢిల్లీవార్త.

మధ్యప్రాచ్యంలో 18 మాసములుగా కాసే గడించిన అనుభవం రెండువిధాల వంగరాష్ట్రానికి అమూల్యమై వుండగలదని గూటరు రాజకీయ విలేఖరి అభిప్రాయం. కాసేకు గల ఆర్థికవ్యవహారముల పట్టయిన సమస్యలపరిజ్ఞానం బెంగాలుకు ఈ విషమావస్థలో అత్యంతం సహాయకారి. ప్రజలు సేనలకు, ప్రభుత్వపు సిబ్బందికి స్వేచ్ఛగా సహకారం సల్పేటట్లు చేసేపద్ధతిపైతం వీరికి అనుభవైకవేద్యమే గనుక ఆగ్నేయ ఆసియా కమాండు అధ్యక్షుడైన మిలిటరీ సన్నాహములకు ప్రధానాశ్రయంగా వున్న బెంగాల్ రాష్ట్ర ప్రజాసహకారాన్ని పొందడానికి అత్యధికంగా వీలుకలుగుతుందని అంటున్నారు.

జనవరిలో కేసి ఆగమనం

జనవరిలో కాసే ఇండియానుబట్టి గవర్నర్ పదవిని స్వీకరిస్తాడు. యుద్ధమంత్రి మండలి సభ్యత్వానికి రాజీనామా ఇస్తాడు. మధ్యధరారంగంలో మిత్రబలములకు పరిస్థితి కొంతవరకు సానుకూలమైనందువల్ల, మధ్యప్రాచ్యంలో శాశ్వతంగా ఒక బ్రిటిషుమంత్రి వుండవలసిన అగత్యం లేదని అధికారులకు తోస్తున్నదట.

కాసేకి అమెరికా సర్టిఫికేట్

కాసే రాజకీయంగా, పరిపాలన శాఖలో గొప్ప అనుభవం గడించినవాడు గనుక, అతడిని గవర్నరుగా పొందడంలో బెంగాల్ బహుభాగ్యశాలి అని ఇండియా మంత్రి అమెరీ ప్రకటిస్తున్నాడు.

జపానుపై మిలిటరీ సన్నాహానికి ముఖ్యమైన కేంద్రమగు బెంగాల్ గవర్నర్‌గా కేడు అనుభవశాలి, కార్యదక్షుడు అగు కాసే గవర్నర్‌గా వెళ్లడం చాలా ప్రాముఖ్యంగల సంగతని 'టైమ్స్' పత్రిక వ్యాఖ్యానించింది.

పూర్వచరిత్ర

మధ్యప్రాచ్యంలో కాసేని మంత్రిగా బ్రిటిషుప్రభుత్వం పేర్కొనగానే ఆంగ్ల, ఆస్ట్రేలియా ప్రధానులకు పెద్ద తర్జన భర్జన జరిగింది. అంతకుముందు ఆస్ట్రేలియా పక్షాన అమెరికాలో మంత్రిగా వుంటూవుండి స్వదేశానికి వారు చాల సేవచేశాడు. అందుచేత సేవాపరాయణుడైన ఒక మంత్రిని బ్రిటిషువారి కప్పగించడం ఆస్ట్రేలియాప్రధాని ఇష్టపడలేదు. చివరకు వివాదం చర్చిల్ ప్రధానికి అనుకూలంగానే అంతమైనది.

జనరల్ ఆకిన్‌లెక్, జనరల్ ఇస్మే, తదితరులతో కలిసి ఇంపీరియల్ వార్ కౌన్సిల్ (సామ్రాజ్యయుద్ధ మంత్రిమండలి)లో 1924 నుండి 1931 వరకు వీరు సభ్యుడుగా వుండెను. ఆ సమయంలో ఆస్ట్రేలియాప్రభుత్వానికి విదేశాంగ వ్యవహార శాఖాధికారిగా ఆయన వ్యవహరించెను.

గాలిపోలీ, ఫ్రాన్సురంగములలో (గత మహాసంగ్రామంలో) వీరు పనిచేశారు. మిలిటరీ డిస్పాచ్ పత్రములలో ఆయనపేరు నమోదై వున్నది.

1931 నుండి ఆస్ట్రేలియా పార్లమెంటులో వీరు సభ్యుడుగా వుంటూవున్నాడు. ఈయన ఆస్ట్రేలియావాసి, ఆస్ట్రేలియా పౌరుడు.

కాసే జననం 1890 లో బంగారు గనులు త్రవ్వించి, బాగా లాభం పొందిన ఒక పెద్ద వర్తక ప్రముఖుని కుమారుడు. గనుల పని లోతో, ఇంజనీరింగ్ వ్యవహారంలోతో వెళ్లవలసినవాడు, రాజకీయాలలో ప్రవేశించాడు.

18 నెలల క్రితం జరిగిన ముచ్చట

గాంధికి ఛాంగ్‌కైషేక్ పంపిన విజ్ఞప్తి పూర్వచరిత్ర

ఢిల్లీ, డిసెంబరు 23:—

గాంధిమహాత్మునకు చాంగ్‌కైషేక్ పంపిన విజ్ఞప్తి పంపినట్లు ఇటీవల పత్రికలలో ప్రకటింపబడిన వార్త 18 నెలల క్రితం జరిగిన ముచ్చట యని తెలియవచ్చుచున్నది.

జపానుపై జరుగుచున్న పోరాటములో గాంధిమహాత్ముడు మిత్రమండలివారికి తోడ్పడవలెనని ప్రార్థించుచు 18 మాసముల క్రింద జనరల్ చాంకైషేకు గాంధీకి ఉత్తరము వ్రాసెనట్లు రూఢిగ తెలియుచున్నది. ఇందు విషయమై విచారణ చేయగా గాంధిగారు చాంకైషేకుకు వ్రాసినలేఖకు ప్రత్యుత్తరముగా చాంకైషేకు ఈ ఉత్తరము వ్రాసెనని తెలియుచున్నది. ఈ ఉత్తరము గాంధిగారిని నిర్బంధించిన తరువాత ఈ దేశము చేరెను. గాంధిగారి పేరనే ఆయన ఈ ఉత్తరము వ్రాసెనా యను విషయ మింకను తెలియలేదు. ఆ సమయముననే యుద్ధం విషయమై కాంగ్రెసువారి వైఖరిని వివరించుచు గాంధిమహాత్ముడు ప్రెసిడెంటు రూజువెల్టుకు ఉత్తరము వ్రాసియుండెను.

అమెరికాలో రైల్వేలు

ప్రభుత్వం స్వాధీన మొనర్చుకొనును

వాషింగ్టన్, డిశంబరు 24:—

అమెరికా సంయుక్తరాష్ట్రాల ప్రభుత్వం రైల్వేలను తన వశంలోకి తీసుకుంటుంది. ఇందుకు తగిన ఏర్పాటులన్నీ సిద్ధం చేయవలసిందని అటర్నీ జనరల్‌కు రూజ్‌వెల్టు అధ్యక్షుడు పుత్తరువు చేశాడు.

మధ్యవర్తిత్వం సలపటానికి రూజ్‌వెల్టు అధ్యక్షుడు గావించిన సూచనను కార్మిక సంస్థలు అయిదింటిలో మూడు నిరాకరించిన మీదట పై నిర్ణయము గావించబడెను.

ఈ సంఘములు తన నిర్ణయమునకు బద్ధులయ్యే పక్షంలో, పరిపక్వర్తగా తను వుంటానని రూజ్‌వెల్ట్ తెలియజేసియుండెను,

కార్మికుల, యజమానుల తగాదా తీరిందాకా యుద్ధం ఆగదనీ, తను అంతకంటే ఆగలేదనీ ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ ప్రకటించాడు. అమెరికా ప్రాణుల క్షేమం, అమెరికా యుద్ధవిజయాలు ఈ సమస్యకు సంబంధించివున్నవని అమెరికా అధ్యక్షుడు తెలియజేశాడు.

సమ్మెకు తయారు

కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఇంజన్‌డ్రైవర్లు, ఫైర్‌మెన్, స్విచ్‌మెన్, కండక్టర్లు అందరు ఇదివర కట్టి నిర్ణయానుసారం సమ్మె చేస్తామని అంటున్నారు. కార్మిక సంఘముల వివిధ శాఖలు సమ్మె నిర్ణయమును బలపరుస్తున్నవి.

యుద్ధనేరస్థుల విచారణలు

ప్రతీకారం జరుపుతామని జర్మనుల బెదరింపు

బెర్లిన్, డిశంబరు 22:—

నూరంబర్గ్‌లో జరిగిన యుద్ధనేరస్థుల విచారణకు ప్రతీకారంగా, తమ వద్దనున్న బ్రిటిషు అమెరికను యుద్ధఖైదీలను మిలిటరీ న్యాయస్థానాలలో విచారణ చేస్తామని జర్మనులు బెదిరిస్తున్నారు. ఇందువిషయమై అధికారరీత్యా వెల్వడిన ఒక ప్రకటనను జర్మను వార్తాసంస్థ వెల్లడిచేసింది.

అయితే జర్మనీ ఏంచేసినా, అంతర్జాతీయ ఒడంబడికలకు భిన్నంగా వర్తించదని జర్మను విదేశాంగ కార్యాలయాధికారి ప్రకటించాడు.

జనవరి 15 లోగా కలకత్తాలో రేషనింగు అమలు

బెంగాలుప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం తాఖీదు

న్యూఢిల్లీ, డిసెంబరు 23:—

జనవరి 15 తేదిలోగా కలకత్తాలో ఆహారధాన్యముల రేషనింగు అమలుజరుపవలెనని కోరుచు, ఇండియా ప్రభుత్వచట్టం 126-వ సెక్షనునుసరించి కేంద్రప్రభుత్వమువారు బెంగాలు ప్రభుత్వమునకు ఉత్తరువు జారీచేసిరని తెలియుచున్నట్లు మా ఢిల్లీప్రతినిధి వ్రాయుచున్నాడు.

ఒకవేయి చిల్లరదుకాణముల ద్వారా ఆహారధాన్యముల పంపకమునకు బెంగాలు ప్రభుత్వమువారు ఏర్పాట్లుచేయవలెననియు, వీని లో 100 కి 45 వంతులు ప్రభుత్వకంట్రోలు క్రిందనున్న దుకాణములుగా నుండవలెననియు, తక్కినవి ప్రయివేటువర్తకులదుకాణములుగా నుండవలెననియు ఇండియా ప్రభుత్వ ఉత్తరువు విధించుచున్నది.

రాష్ట్ర కేంద్రప్రభుత్వాలకు తగాదా

ఈ విషయమున బెంగాలుప్రభుత్వమునకు ఇండియా ప్రభుత్వమునకు కొంత తగాదా ఏర్పడినదనియు తుదకు ఇండియా ప్రభుత్వం ఆహారసభ్యుడు సర్ శ్రీవాత్సవగారి పట్టుదల ఫలితంగ పైరూపంలో ఉత్తరువు పంపబడెననియు తెలియుచున్నది. ఇంత త్వరలో కాకుండ కొంత ఆలస్యంగ వంగరాష్ట్రంలో రేషనింగు విధానాన్ని అమలుజరుపవలెననియు, బియ్యం అమ్మకంవిషయంలో ప్రైవేటు వర్తకుల పాపులు వుండకూడదనియు బెంగాలు ప్రభుత్వంవారి అభిప్రాయమైయున్నది. కాని ఇండియాప్రభుత్వంవారు సాధ్యమైనంత త్వరలో రేషనింగు అమలులోనికి రావలయుననియు, బియ్యం సప్లయి విషయంలో సామాన్య వర్తకులకు కూడ కొంతభాగం ఇవ్వవలయుననియు పట్టుపట్టినట్లు తెలియుచున్నది. ఇండియా ప్రభుత్వ చట్టం 126 వ సెక్షనుప్రకారం, యుద్ధంవల్ల ఏర్పడు ప్రత్యేకపరిస్థితులలో రాష్ట్రీయ ప్రభుత్వ నిర్వహణవిషయమై కేంద్ర ప్రభుత్వమువారు కొన్ని ఉత్తరువులు జారీచేయవచ్చును. ఈ అధికారం అనుసరించి ఈ సందర్భములో ఇండియా ప్రభుత్వంవారు చర్య తీసికొనుచున్నారు.

'గాంధిని వదలమనటంలో అర్థంలేదు'

కాంగ్రెసుపట్ల ముస్లింలీగు వైఖరి

జిన్నాగారి ప్రకటన

కరాచి, డిశంబరు 23:—

'గాంధిగారిని పదేపదే వదలమని కోరటం నిజంగా నాకేమీ అర్థం కనిపించటంలేదు' అని ముస్లింలీగు అధ్యక్షులు ఎం. ఎ. జిన్నాగారు అమెరికా పత్రికా విలేఖరి సందర్శించగా చెప్పారు.

జిన్నాగారింకా ఇల్లా చెప్పారు:— గాంధిగారిని నిర్బంధంలో వుంచారని బ్రిటిషుప్రభుత్వాన్ని దూషణబట్టు కోవటంలోగాని, ఆయన్ని వదలిపెట్టమని పదే పదే కోరటంలోగాని, వదలుతారని ప్రజలు పెద్ద ఆశపెట్టు కోవటంలోగాని నా కర్థం కనిపించటంలేదు. కావాలంటేగాంధీగారుఇవాళ విడుదల కావచ్చు బ్రహ్మాండమైన ప్రజోద్యమాన్ని ప్రారంభిస్తానని బెదిరించినందుకు ఆయన్ని పట్టుకున్నారు. ఆ బెదరింపు వుపసంహరించుకుంటే ఆ ప్రభుత్వం విడుదల చెయ్యటానికి వీలౌతుంది. ఆయన అల్లా చేస్తే వదలిపెట్టటానికి ఎట్టి ఆక్షేపణ ఉండదు. పాకిస్తాన్ కోసం పాకిస్తాన్ ముస్లింలు పోరాటంసాగిస్తే కాంగ్రెసు మాతో చేతులు కలుపుతుందా అని నేను అడుగుతున్నాను. పాకిస్తానువుద్యమం ఫలిస్తే భారతదేశంలో నాల్గోవంతు మాత్రం ముస్లింలకు స్వాతంత్ర్యంతో పాటు మూడు వంతులు భారతదేశంలోవున్న హిందువులకు గూడా అయాచితంగా స్వాతంత్ర్యం లభిస్తుంది గదా! కాంగ్రెసు కలవదని నాకు తెలుసు. కాంగ్రెసుయొక్క అఖండస్తాన్ కోర్కెను అంగీకరించమని బ్రిటిషువారిపై సాగించే వుద్యమంలో లీగు యెల్లా కలుస్తుంది? అఖండ హిందూస్తానంలో ముస్లింలను రాసిరంపాన పెట్టినట్లే వుంటుంది. హిందువుల దయాధర్మభిక్షానికి నోరు తెరచుకు కూర్చోవాలి.

మందు దట్టించి మామాట వింటావా వినవా అని బ్రిటనుపై కాంగ్రెసు పిస్తోలును గురిపెట్టింది. ఇది ఒక్క బ్రిటనుపైనేగాదు ముస్లింలపైకికూడా. కాంగ్రెసువాళ్లు చెప్పినట్లు బ్రిటిషువాళ్లు ఒప్పుకుంటే, కాంగ్రెసువాళ్ళ ఇష్టప్రకారమే ముస్లింల గతి

2-వ పేజీ చూడుడు.

ప్రతిష్టంభన నివారణకు అవకాశంలేదు

డా॥ ఖరే ప్రకటన

లాహోరు, డిశంబరు 23:—

ఇండియా ప్రభుత్వ ఖండాంతర శాఖ సభ్యుడగు డా॥ ఎన్. బి. ఖరే గారు నేటి ఉదయము యిచ్చటికి వచ్చిరి.

ప్రతిష్టంభనము నంతమొనరించుటకవకాశమేమైన కలదాయని ప్రశ్నింపగా ప్రస్తుతము దేశమునందలి వివిధ రాజకీయ పక్షములు తమలోతాము రాజీపడు నవకాశముగాని, ప్రభుత్వమువారును వివిధ రాజకీయ పక్షములను రాజీపడు నవకాశముగాని కనబడుటలేదని డా॥ ఖరేగారు చెప్పిరి.



మెషినరీ అమ్మకము

ఒక 80' చిమ్నీ 16" డయామీటరు (10 సెక్షన్సు) అమర్చబడి వున్నది. వచ్చి చూచుకొనవచ్చును. విక్రయములకు. మద్రాసు యెనామిల్ వర్క్స్ లిమిటెడ్, 65 పెడెక్‌హౌస్‌రోడు, పి. టి. మదరాసు.

టెండరు నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటీ

మునిసిపల్ సరిహద్దులలోని నర్సాపురం కాలువరోడ్డు 5 ఫర్లాంగుల పొడవు సిమెంటు కాంక్రీటు చేయుటకు సీలుచేసిన టెండర్లు 5-1-1944 తేదీ సాయంత్రం 4 గంటల వరకు కమీషనరుగారిచే తీసికొనబడును. యెస్టిమేటు మొత్తము రు 31,800 లు. టెండరు ఫారములప్రకారం సిమెంటు డిపార్టుమెంటు ద్వారా సప్లయి చేయబడును. టెండరుకోరువారు స్పెసిఫికేషనులు వగైరాలు మునిసిపల్ ట్రెజరీలో రు 6/-లు జమకట్టినమీదట సప్లయిచేయబడును. యితర వివరములు ఆఫీసు పని చేయు రోజులలో మునిసిపల్ యింజనీరుగారి వద్దనుండి తెలిసికొనవచ్చును.

తమ్మనీడి సత్యనారాయణ,
కమీషనరు.
పాలకొల్లు మునిసిపల్ ఆఫీసు, 22-12-43.

నోటీసు

మదనపల్లి డి॥ ము॥ కోర్టులో
O. P. 62/43.

పిటిషనర్:—భాస్కర సూర్యనారాయణ శెట్టి.

రెస్పాండెంట్లు:-1 భాస్కర వరలక్ష్మమ్మ, 2 భాస్కర వెంకట్రామయ్య, 3 భాస్కర త్రినివాసులు, 4 యా క్రిష్ణమూర్తి.
2 to 4 మైనర్లు గా॥ 1-వ రెస్పాండెంటు.

ఒకటవ రెస్పాండెంటు భర్త పోతీ ఆదినారాయణశెట్టి హిందూ స్థానీకో - ఆపరేటివ్ ఇన్‌స్యూరెన్సు సొసైటి లిమిటెడ్; కలకత్తాలో ఇన్‌స్యూర్ చేసియుండే పాలసీ నెం. 328067 రు క్రింద రావలసియుండే రూ. 2668-8-0 వసూలు చేసికొనుటకు సక్సెషన్ సర్టిఫికేటు పొందగోరి పిటిషనర్ దాఖల్ చేసియుండే పై పిటిషన్ 6-1-44 తేదికి వాయిదా వేయబడినది. అందుకు ఎవరికైనను ఆక్షేపణ వున్న యెడల పై కోర్టులో సదరు తేదీన పగలు 11 గంటలకు హాజరై తెలుపుకొనవలెను.

మదనపల్లి, 22-12-43 } డి. వెంకటరమణ శెట్టి, ప్లీడర్.

ప్రకటన

వంటచెరుకు - మద్రాసుపట్టణము అనుకొనియున్న జిల్లాలనుంచి రవాణా నిషేధము

భారత దేశ రక్షణనిబంధనలలో 81-వ నిబంధనయొక్క ఉపనిబంధన (2) క్లాజు(a),ప్రకారంమద్రాసు ప్రభుత్వంవారు ఈక్రింద తెల్పినజిల్లాలలో ఏచోటునుంచి గాని బయటకు ఏప్రదేశమునకైనను స్థానిక జిల్లా ఫారెస్టుఆఫీసరు జారీచేసిన అనుమతిక్రింద తప్ప రోడ్డునుంచిగాని, రైలునుంచిగాని, కాలువనుంచిగాని, సముద్రమునుంచిగాని వంటచెరుకు రవాణా నిషేధించినారు:

కడప రెడ్డియా జిల్లా
చిత్తూరు ,,
నెల్లూరు ,,
గోదావరి ,,
ఉత్తర ఆర్కాటు ,,
దక్షిణ ఆర్కాటు ,,

పర్మిట్లకొరకు ఏజిల్లా ఫారెస్టుఆఫీసరుకు దరఖాస్తుచేయవలెను, పూర్తి జూరిస్‌డిక్షనుకు సంబంధించిన వివరములు తి 30-11-1943 భోర్టు సెంటు జార్జి గెజటు 1-వ భాగమున 1029-1030 పేజీలలోని నోటిఫికేషనులో చూచుకొనవచ్చును. ఇంకను ఏమైన ఇతర వివరములకు ఈక్రిందివారికి వ్రాసికొనుడు.

స్పెషల్ ఆఫీసరు,
మద్రాసు సిటీ వంటచెరకు సప్లయి, ఆఫీస్ ఆఫ్ ది చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, ఎగ్మూరు, మద్రాసు.

డి నేచర్డు స్పిరిటు

డి. యస్. 2.8.3 లైసెన్సు హోల్డర్లు కావలసిన స్పిరిటుకు లైసెన్సులతో ఆర్డర్లు పంపేది. యన్. వరసిద్ధారావు, D.S I. లైసెన్సుహోల్డరు, నంద్యాల. (M.S.M.Rly)

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, టి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.



గంటల పంచాంగం

స్వభాను సం॥ మార్గశీర్ష బ॥ త్రయో॥ 1943 సం॥ డిసెంబరు 25 శనివారం

శ॥ త్రయ 1.40 అనూ 3.54 వర్జ్యం రా 9-27 ల 11-1 కు.

బ॥ చతుర్దశి డిసెంబరు 26 ఆదివారం

అ॥ చతు ఉ 12.37 జ్యే 3-27 వర్జ్యం రా 11-14 ల 12 46 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష బ॥ ద్వాదశి శుక్రవారము

పుండుపై కారంచల్లడం

"భారతీయునితో గాని, మరే రంగు జాతీయునితో గాని కలసి సహపంక్తిని కూర్చొనడానికి నేను ఏ మాత్రమూ ఒప్పుకోను. నేనొక్కడనే గాదు, ఇతర శ్వేత సభ్యులెవ్వరునూ గూడ అందుకు ఈషణ్మాత్రమూ అంగీకరించరు." దక్షిణాఫ్రికాలో భారతీయులకు సాంఘిక సంఘములలో వోటింగు హక్కు నొసగవలెనను సూచన నెదుర్చుచు బక్సుబర్గ్ పురపాలక సంఘాధ్యక్షుడగు వెంటర్‌గారు నుడివిన పైవాక్యము చాల మొరటుగను అనాగరకముగను గన్పింపవచ్చును. బ్రిటను - అమెరికాలనే గాక దక్షిణాఫ్రికా మొదలగు అధినివేశముల గూడ శత్రులనుండి రక్షించుటకు, లక్షలకొలది భారతీయులు రణరంగములయందు తమ ప్రాణముల నర్పించి పోరాడుచున్న సమయమున గూడ భారతీయులనీ విధముగ తృణీకరించి నీచముగ మాటలాడుట చాల అవివేకమనియు కృతఘ్నత యనియు చెప్పవచ్చును. కాని వెంటర్‌గారీ సందర్భమున దక్షిణాఫ్రికా శ్వేతజాతుల మనోభావములల మరుగు పరచుకుండ వెల్లడించెనే గాని, ఎక్కువ ఏమియు చేయలేదు.

ఇట్టి దురహంకారమును కృతఘ్నతయు దక్షిణాఫ్రికాకు గాని, ఇతర అధినివేశములకు గాని కొత్తగాదు; దక్షిణాఫ్రికా, కేవలము అరణ్యముగ నున్నపుడు భారతీయులచటకు జని దానిని నివాసయోగ్యముగ నొనర్చిరి; ఆ దేశముయొక్క నేటి ఆర్థిక, పారిశ్రామికాభ్యున్నతి యంతయు భారతీయ కార్మికుల కాయకష్టముచే సాధింపబడిన దనుటయం దత్యుక్తి ఏ మాత్రము లేదు. అయినను, భారతీయు లిపుడు దక్షిణాఫ్రికాయం దడుగిడుటకు వీలులేదు. ఇది వర కచట నున్న భారతీయులకు—వారెంత విద్యాధికులైనను, ధనికులైనను—సాధారణ పౌరస్వత్వములు గూడ లేవు. ఒక్క దక్షిణాఫ్రికాయే గాదు. ఆస్ట్రేలియా, కెనడా మొదలగు ఇతర అధినివేశములు గూడ, ఆసియా జాతులవారు తమ అధినివేశములలోనికి స్వేచ్ఛగ వలసరారాదని నిషేధించినవి. జపాను గతపత్పరము తూర్పు ఆసియాదేశములను, పసిఫిక్ దీవులను ఆక్రమించినపుడు—గాంధీజీకు లగు కొలదిమంది చైనా స్త్రీలను పురుషులను మాత్రము - తాత్కాలికముగ తమ దేశమును ప్రవేశింపవచ్చు నని, ఆస్ట్రేలియా ప్రభుత్వము, ఆసియాజాతులపై గల నిషేధమును తాత్కాలికముగ మాత్రమే సడలించెను.

అధినివేశములయందలి శ్వేత ప్రభుత్వములు భారతీయుల నీ విధముగ అస్పృశ్యులుగ పరిగణించి, అవమానపరంపరలకు గురిచేయుచున్న సమయమున, ఆస్ట్రేలియా దేశీయు డగు కాసేగారి నిపుడు బెంగాలుప్రభుత్వమునకు గవర్నరుగ నియమించుట—భారతీయులకు పుండుపై కారము చల్లినట్లుండుట నిశ్చయము. బ్రిటిషు ప్రభుత్వమింతవరకును ఆంగ్లదేశీయులగు వారిని మాత్రమే ఈ దేశమున గవర్నరులుగ నియమించుచున్నది. అధినివేశముల పౌరులనుండి ఎప్పుడును నియమించి యుండలేదు. తమ సంప్రదాయములకు విరుద్ధముగ బ్రిటిషు ప్రభుత్వ మిపుడేల కాసేగారిని నియమింపవలసి వచ్చెనో దురూహ్యముగ నున్నది. అధినివేశములు — అందు ముఖ్యముగ ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా లిటీవల తమ దేశమున గవర్నరు జనరలు పదవులకు తమ దేశీయులనే నియమింపవలెను గాని, ఆంగ్లదేశమునుండి దిగుమతిచేయరాదని ఆక్షేపించుచున్నవి. అట్టిచో ఒక అధినివేశ పౌరుని మరియొక అధినివేశమునకు గవర్నరు జనరలుగ నియమించుట ఎంత ఆక్షేపణీయమో వేరుగ చెప్పనక్కరలేదు. అధినివేశముల యందలి శ్వేతజాతులకే అంగీకారము గాని ఈ పద్ధతిని భారతదేశము మాత్ర మెట్లు సహించును. ఈ పదవికి తగినవారాంగ్లదేశమున లేనిచో, నీదేశమున నెందరో గలరు. కేంద్రప్రభుత్వ నిర్వహణభారము నిపుడు వహించియున్న భారతీయుల శక్తిసామర్థ్యములను ఇటీవల ఎమెరీయే ప్రశంసించెను. భారత దేశమునంతను పరిపాలించుచున్న అంతమంది వ్యక్తులలో, ఒక్క బెంగాలు గవర్నరు పదవి నధివసింప గలవారు లేక పోయిరా!

కాసేగారి నియోజనము, ఇటీవల బ్రిటిషు ప్రభుత్వ వైఖరిని గమనించు చున్న భారతీయులకు తీవ్రమగు అనుమానముల గల్గించి తీరును. భారతదేశ మింతవరకును ఒక్క ఆంగ్లప్రభుత్వమునకు మాత్రమే దాస్య మొనర్చుచున్నది. ఆంగ్ల దేశమునందలి ప్రజలు మాత్రమే, భారతీయులకు యజమానులుగ నున్నారు. ఇటీవల బ్రిటిషుప్రభుత్వము భారతదేశము యెడల ననుసరించు విధానమును గురించి, అధినివేశములయందలి శ్వేత ప్రభుత్వముల గూడ సంప్రదించుచున్నది. ప్రైరీబోల్గీప్రభువు భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి నొసగుటకు ప్రభువులసభలో చట్టము నుపపాదించినపుడు, ప్రభుత్వము తరఫున క్రేన్‌బోరన్ ప్రభువు ప్రతిఘటించుచు, ఈ విషయమై అధినివేశముల సంప్రదింపకుండ వ్యవహరించుటకు వీలులేదని గావించిన ప్రకటనయే ఇందుకు నిదర్శనము. కాసేగారినియోజనమట్టివిధానముచే వేరేపింపబడలేదని చెప్పుటకష్టము. ఈ విధానమును సాగనిచ్చినచో, ఒక్క బ్రిటిషు ప్రభుత్వమే గాక, అధినివేశములందలి శ్వేతప్రభుత్వములన్నియును గూడ సమష్టిగ, భారతదేశముపై పరిపాలనాధికారము చలాయించు పరిస్థితు లేర్పడవచ్చును. ఇట్టి చర్యలు, ఇదివరకే బ్రిటనుపై ఈ దేశమున వ్యాపించియున్న అసంతృప్తిని మరింత యధికమొనర్చుట నిశ్చయము.

పత్రికలకాగితం ధరల తగ్గుదల

లండన్, డిశంబరు 12:—

పత్రికల కాగితంఖరీదు టన్నుకు నాలుగు 1 1/3 పౌనులు తగ్గిందని పేపరుసప్లయి కంపెనీ ప్రకటించినది. (వివిధ పత్రికలకలసి ఈకంపెనీని ఏర్పాటుచేసికొన్నవి.) యుద్ధారంభంనాటి పేపరు ఖరీదు తగ్గడానికి ఇదే ప్రథమం.

కాగితపరవాణా పరిస్థితి అభివృద్ధిచెందినదనీ మూడేళ్లు తర్వాత 1944 జనవరి వరకు ఈ తగ్గింపుధర అమలులో వుండగలదని కంపెనీ ఆశిస్తున్నది.

వైటెస్కు యుద్ధం

జోబ్లిన్‌వద్ద జర్మనులపోటు తీవ్రత దాల్చుచున్నది

మాస్కో, డిశంబరు 23:—

గురువారంరాత్రి వెలువడిన సోవియటు ప్రకటన యిట్లు దెలుపుచున్నది.

నేడు నెవెలుకు దక్షిణంగా మనసేనలు బాగా విజృంభిస్తూ శత్రువు నుండి అనేక జనావాసములను ఆక్రమించెను. జోబ్లినుకు నైరుతిగా జర్మనులు విశేష టాంకులు, పదాతులు ఉరికించిచేసిన తిరుగుదాడులను మనసేనలు ప్రతిఘటించి శత్రువుకు అపారజననష్టం సంభవింపచేసెను. కొరోస్టెన్ ప్రాంతంలో మన సైన్యాలు శత్రువుయొక్క టాంకులయు పదాతులయు పలుదాడులను తిరుగగొట్టి నిలదొక్కుకొని వృద్ధి పరుచుకొన్నవి.

ఇతరరంగాలలో పహారా చర్యలు కొద్ది పిరంగుల కాల్పులు మాత్రమే జరిగెను. డిశంబరు 22 వ తేదీని అన్ని స్థలాలలో కలిసి 128 జర్మను టాంకులు నాశనమొనర్పబడెను.

2000 జర్మనులు హతులైరి

జోబ్లిన్ నైరుతిగా జర్మనులు వ్యర్థముగాచేసిన టాంకుదాడులందు వారు 2000 మందిని గోల్పోయిరి. పందటాంకులలో 30 లేక 40 టాంకులు నాశనమయ్యెను.

జర్మనుల ఉధృతి ఎక్కువగుచున్నది

కీవురంగమున కోరోస్టెన్ శాఖలోను, జోబ్లినుకు నైరుతిగాను జర్మనులపోటు విశేషతీవ్రత దాల్చుచున్నదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి దెలుపుచున్నాడు. ఎర్రసైన్యం వెనుదీయకుండా ధీకరముగా పోరాడుతూ, శత్రుసైనికులను టాంకులను విశేషముగా నష్టపరచుచున్నారు. గత 24 గంటలలో టాంకులకు ఫిరంగులకు అతిధీకర సంఘర్షణలు జరిగెను. జర్మను టాంకులను ధ్వంసంచేయగల్గు శక్తి రష్యనులు యీ సంఘర్షణలలో నిరూపించారు.

వైట్ రష్యా ఉత్తరభాగమున సోవియటు సేనలు కష్టమైన ప్రదేశంలోగూడా ముందుకు తోసుకొనిపోతూ, వైటెస్కు మీద వత్తిడి ఎక్కువ చేసెను.

వైటెస్కు యుద్ధం

వైటెస్కు యుద్ధంలో ఉభయపక్షాల వారు విశేషఆధునిక యుద్ధసామగ్రిని పోరాటంలో ఉరికిస్తున్నారు. అనేకచోట్ల ఫిరంగులసమరం అతిముమ్మరముగ సాగుచున్నది. సోవియటు అశ్వికులు కడు సాహసంతో శత్రుపార్శ్వముల నుండి ముందుకు తోసుకొని పోతూ శత్రుదళములను వెనుకనుండి భేదించుచున్నారు. అనేకస్థలములలో ఉభయ సైనికులకు ముష్టియుద్ధాలు కూడా సాగుచున్నవి. ఎర్రసైన్యం పురోగమనమును అడ్డుటకు జర్మనులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. వైటెస్కు సమీప రక్షణల వద్ద జర్మనుల ప్రతిఘటన మరింత ఎక్కువగుచున్నది. జర్మనులు రోజుకు సుమారు 20 మారులు తిరుగుదాడులు సాగిస్తున్నారు.

ఇటలీయుద్ధం

ఇటలీలో మిత్రపురోగమనం

అల్జీయర్సు, డిశంబరు 23:—

ఇటలీయందు బ్రిటిషు అష్టమసేన రంగములో జర్మనులు వెనుకకు నెట్టబడుచున్నారని అధికార ప్రకటన దెలుపుచున్నది.

మధ్యరంగంలో భారతీయసేనలు చాలా దూరం ముందుకుపోగల్గినవి.

కావల్లో శిఖర ఆక్రమణ

పంచమసైన్యం వెనాఫ్రోకు వాయవ్యంగా 3½ మైళ్ల దూరమునగల కావల్లో అను శిఖరమును ఆక్రమించెను.

ఒర్టోనాలో భీకర పోరాటం

ఆడ్రియాటికు రంగంలో యింకా జర్మనుల వశమునగల ఒర్టోనాకు ఈశాన్యంగా భీకరపోరాటం సాగుచున్నది.

స్పెయిన్ రాజ్యాంగ వ్యవహారంలో మార్పు?

మాడ్రిడ్, డిసెంబరు 23:—

పరిపాలక శాఖోద్యోగీయుల నిర్ణయాలపై న్యాయస్థానాలకు అపీలుచేసే అధికారం ప్రజలకు వుండేటట్లు చేయడం నిమిత్తం స్పెయిన్ శాసనసభలో ఒక బిల్లు చర్చకు రాబోతున్నది. ఈ చర్చ జరుగవచ్చునని జనరల్ ఫ్రాంకో మంత్రిమండలిసమావేశంలో అంగీకరించారని తెలుస్తున్నది. అధికారసీత్యా, ఈ విషయాన్ని విశదీకరిస్తూ ఒక ప్రకటన వల్వడినది.

ఫాసిస్టుపాలనకు పూర్వం ప్రజలకు ఈ అపీలుచేసే అధికారాలు వుండేవి. వాటిని పునరుద్ధరించడమే ప్రస్తుతం చర్చనీయాంశమైన బిల్లు ఉద్దేశ్యం.

తక్షణం టిమోర్ నుండి వైదొలగండి!

జపాను బలములకు పోర్చుగల్ హెచ్చరిక

లిస్బన్, డిసెంబరు, 23:—

టిమోర్ వదలి జపానుబలములు తక్షణం వెళ్ళిపోవలెనని పోర్చుగల్ కోరుతున్నదని నేడు 'జర్నల్ డి కమెర్సియో' పత్రికలో ఒక వ్యాసంలో ప్రకటితమైనది. ప్రభుత్వ పోత్సాహం ఈ వ్యాసరచనకు కారణమని అంటున్నారు. నిన్నటిరోజున పోర్చుగల్ ప్రధాని డాక్టర్ సలాజార్ పోర్చుగల్‌లోని జపానుమంత్రితో చాలసేపు సంప్రదించారు. వెంటనే నేడుదయం ఈ వ్యాసం వెల్వడడం గమనార్హం.

టిమోర్ సమస్యపై సంపాదకీయం వ్రాయడానికి 'జర్నల్ డి కమెర్సియో'కు అధికారులు అనుమతి ఇచ్చారట. సంపాదకీయవ్యాఖ్యలో ఇలా వున్నది: "రెండేండ్ల కాడు టిమోర్ ఉదంతం ఆరంభమైనది పోర్చుగల్ అంతా ఏకమై, ఒక్క మాట మీద నిల్చి, ప్రభుత్వాన్ని విశ్వసించి మన్నకున్నది. ఇకమీద కూడా మాట్లాడక వూరుకుంటే, తాను కలిగివున్న స్వతంత్ర రాజ్యాధికారాన్ని పోర్చుగల్ పరిమితం చేసుకున్నట్లవుతుంది. డాక్టర్ సలాజార్ ఇటీవలి అభిభాషణంలో గత 21 మాసములుగా జరిగిన వర్ణనాతీతమైన హింసాకాండ, వినాశనం, మానవత్వానికి క్రైస్తవ తత్వానికి హానిగలిగించు విధ్వంసకచర్యలు స్పష్టంగా వ్యక్తమైనవి."

కృష్ణజిల్లాలో రేషనింగు

దర్బారులో కలక్టరు ప్రకటన

బెజవాడ, డిసెంబరు 24:—

కృష్ణజిల్లాయందు మూడు మునిసిపాలిటీలందు (మచిలీపట్నం, గుడివాడ, బెజవాడలందు) ఫిబ్రవరిలో బియ్యం రేషనింగు ప్రారంభించబడును. ప్రజలు తోడ్పడవలెనని కలెక్టరు రా.బ. దివాకర మహంతిగారు నిన్న జరిగిన దర్బారులో తెలిపిరి.

కలక్టరుగారు జిల్లా పోలీసుసూపరింటెండెంటు క్వాజా మొహిఉద్దీనుగారికి ఖానుబహాదూరు బిరుదు సదరు ఆలపాటి కుటుంబరావుగారికి నాయక మొదల్యారుగార్లకు రావుబహాదరు బిరుదులను ఒసంగిరి.

శ్రీ శ్రీ॥ చీరాల రాఘవయ్యగారు

చీరాల, డిశంబరు 23:—

ఈ వూరి వాస్తవ్యులు శ్రీయుత చీరాల దాసయ్యగారి కొమారుడు రాఘవయ్యగారు కొంతకాలము నుండి వ్యాధిగ్రస్తులై వారి 50 ఏటవారి స్వగృహమున (ఈవారంలో) చనిపోయిరి. వీరు 1921 సం॥ జరిగిన మ్యునిసిపల్ ఆందోళనలో గ్రామ త్యాగము చేసి ఆంధ్రరత్నంగారి నాయకత్వమున పనిచేసి కారాగారమునకు వెళ్లిరి.

కరాచీ ముస్లిం లీగు సమావేశ

1-వ పేజి తరువాయి

నిర్ణయింపబడేట్టుంటే ముస్లింలకు యెన్నడూ కూడా పాకిస్తాన్ రాదు. స్వాతంత్ర్యమూ లేదు.

ముస్లింలీగు పతాకోత్సవం

కరాచి, డిసెంబరు 23:—

లీగు అధ్యక్షుడైన జిన్నాగారిని సమావేశం మండపంద్వారకు పూరేగింపుతో తీసుకువెళ్లారు. అక్కడ వారి గౌరవార్థం 31 బొట్లు ప్రేల్చారు. తమ కిచ్చిన అఖండ స్వాగతానికి కృతజ్ఞతలు పుతూ పాకిస్తాన్ సంధర్భంలో ఇల్లా చెప్పారు: నా జన్మస్థానమైన కరాచీ నగరంగలో నా కిల్లాంటి గౌరవం జరగటం నాకు మహాసంతోషమైంది. మనమంతా ఏకీభావంపూని పనిచేస్తే మన లక్ష్యాన్ని సరి తీరగల్గుతాం. ఇందు సింధు రాష్ట్రం బాధ్యత పెద్దది. పాకిస్తాన్ కు కరాచీ సింహద్వారం. పాకిస్తాన్‌లో సింధు, పంజాబు, సరిహద్దురాష్ట్రాలు, తెలుచిస్తాన్ వుంటాయి. మనపతాకం ఎప్పుడూ ఎగురుతూ వుండేట్లు చూసేనిధి మనపై వుంది.

పాకిస్థాన్ సాధించటానికి మార్గం

పాకిస్తాన్‌ను సాధించటానికి ఒకనిర్దిష్ట విధానం కరాచీ లీగుసమావేశం నిర్ణయింపబడుతుందని లీగునాయకుల ద్వారా తెలుస్తోంది.

ముస్లింలీగు-రాజకీయసమస్య

కరాచీ, డిశంబరు 24:—

అ. భా. ముస్లింలీగు కార్యవర్గం నేడినట సమావేశమై రాజకీయ పరిస్థితులను, రాజప్రతినిధిగారి ఉపన్యాసాన్ని సాంగోపాంగముగా నర్చించినవి.

లీగు సమావేశము యొక్కటి ముందుకలసిన తీర్మానమును పరిశీలించుటకు కార్యవర్గం వారొక ఉపసంఘాన్ని నియమించిరి.

కార్యవర్గంవారు రాజకీయ పరిస్థితులలో కొత్త మార్పులేమీ జరుగలేదని భావించుచుండిరనియు అందుచే రాజకీయసమస్యకు సంబంధించి ఏవిధమగు కొత్త సూచనలను కావించరనియు ఇటీవలి విడుదలను కూడుకొన్నారు.

ముద్రలు లేని బట్టల విడుదల

ఇండియా ప్రభుత్వంవారి యేర్పాట్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 23:—

ఇండియా ప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

1943 సం॥ జనవరి 31 వ తేదీ అనంతరము, సాధారణముగా ఒక వ్యక్తికి కావలసిన దాని కంటె హెచ్చుగా ముద్రలులేని బట్టలను, నూలును (అనగా 1943 సం॥ ఆగస్టు 1 వ తేదీకి పూర్వము ఉత్పత్తియైన బట్టనూలు) యేవ్యక్తి వుంచుకొనరాదనియు, ఇట్లు వుంచుకొన్నయెడల చట్టమునకు విరుద్ధమనియు గత నవంబరు 23 వ తేదీ ప్రకటన స్పష్టముచేసెను. ముద్రలులేని యిట్టిబట్టను, నూలును డిసెంబరు 31 తేదీ అనంతరము విడుదలచేయుటకు ప్రభుత్వమువారు యేర్పాట్లుచేయుచుండిరనిగూడ సదరు ప్రకటనలో తెలుపబడెను. ఇందువిషయమై ప్రభుత్వమువారు ఈ క్రిందియేర్పాట్లు గావించిరి:—

డిసెంబరు 31 వ తేదీ అనంతరము వర్తకులవద్ద కనబడు ముద్రలులేని బట్ట, నూలు సీజుచేయబడును. ఇందు విషయమై వర్తకులు కోర్టులకు వెళ్లి కోర్టువారి పరిష్కారము పొందవచ్చును. లేదా స్వల్పరుసుము చెల్లించి రాష్ట్రీయ ప్రభుత్వాధికారులచేతను, సంస్థానాధికారులచేతను విలక్షణమైన ముద్రవేయించుకొనుట కంగీకరింపవచ్చును. చిల్లరగ అమ్ము బట్ట, నూలు గరిష్ఠ ధరలను ఈ ముద్ర సూచించును. ఈ ధరమిల్లు ధరకంటె 100 కి 10 వంతులు హెచ్చుగా నుండును. ఇదిగాక ముద్ర వేసినందుకుగాను మిల్లుధరలో 100 కి 10 వంతులకు సమానమగు రుసుమును వర్తకుడు చెల్లింపవలసియుండును. ఇట్లు వసూలైన మొత్తమును రాష్ట్రీయ ప్రభుత్వములను, సంస్థాన ప్రభుత్వములను పరిపాలన సంబంధమగు ఖర్చులకును, బట్టలుకొను దీదల పనియార్థము గైకొను చర్యలకును వినియోగించెదరు.

మదరాసు విశ్వవిద్యాలయం

మదరాసు, డిశంబరు 24:—

ఈ నెలలో జరిగిన ప్రిలిజిస్ట్రేషను పరీక్షలలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు నెగ్గిరి.

2 3 5 6 8 9 11 నుండి 16 18 నుండి 20 23 24 27 28 30 నుండి 33 37 40 42 43 45 47 49 నుండి 51 53 నుండి 55 57 60 నుండి 63 65 66 69 నుండి 76 78 నుండి 80 82 84 85 87 88 91 92 94 నుండి 98 100 104 నుండి 114 117 118 123 125 నుండి 127 129 నుండి 131 133 నుండి 138 142 144 నుండి 152 156 నుండి 158 160 161 163 165 నుండి 171 173 175 నుండి 182 184 185 187 నుండి 191 193 నుండి 201 203 205 నుండి 207 209 211 214 నుండి 216 219 నుండి 227.

వెరోలువై శ్రీ పుతుంబాక శ్రీరాములుగారి విడుదల

తంజావూరు జెయిల్లో డిటెన్యూగా వుంటున్న శ్రీ పుతుంబాక శ్రీరాములుగారు, (గుంటూరు జిల్లాబోర్డు సభ్యులు) 15 దినములు పెరోల్‌పై విడుదలచేయబడి వేడిచటికి వచ్చినారు.

మద్యనిషేధ సభ

మదరాసురాష్ట్ర మద్యనిషేధసభ వి. పి. హాలులో 27 తే 1 గం పి. చంద్రయ్యగారి అధ్యక్షతన జరుగును. మదరాసు ఖాదీ ప్రారంభోత్సవం జరుపును.

చెన్నపురి ఆంధ్రమహాసభ

25 వ తేదీ సాయంకాలం 6 గంటలకు ఆంధ్రసభవారి యాజమాన్యమున వి. పి. హాలులో శ్రీమతి కొకుమాను పుష్పకలితదేవి (తెనాలి) గారి, డి. వెంకటేశ్వర్లు ఫిటేలు, టి. రామానుజ సూరి మృదంగం పాటకచేరి జరుగును.

ఇండియన్ ఫైన్ ఆర్ట్సు సంఘం వార్షికోత్సవాలు

మదరాసు ఇండియన్ ఫైన్ ఆర్ట్సు సంఘంవారి వార్షికోత్సవాలు శనివారం 25 తేదీ సా॥ 4-45 గంటలకు గోఖలే హాలులో న్యాయమూర్తి యస్. చంద్రశేఖరయ్యరుగారిచే ప్రారంభింపబడును.

దుస్తులమోజు

మేరీ మార్టిండేలు అను నామె సెంట్రలు స్టేషనులో పురుషు అన్నలకి కోరి మిలిటరీ దుస్తులు ధరించి, అపకీర్తనునందు చేరుంది చేరినట్లు నటించినందున రూ. 50 జరిమానా విధించబడెను.

రెండోరంగానికి ఈ సెన్ హోవరు

న్యూయార్కు, డిసెంబరు 23:—

పశ్చిమ బరోపాఖండంలో ప్రారంభించబోయే రెండోరంగానికి ఈ సెన్ హోవరు సేనాన్ని సేనాధిపతిగా నియమిస్తారని వాషింగటన్ వార్తన నిన్న న్యూయార్కు పత్రికలు ప్రకటించినవి.

నోటీసు

(కోర్టు ప్లానింగు రూల్సులోని 34 (ఎ) రూలుక్రింద)

ఈ దిగువ నోటిఫికేషన్ తెనాలి మ్యునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డుమీద 10-12-43 తేదిన ప్రచురించ బడినది:—

5-2-43 తేదిగల కౌన్సిల్ మీటింగులో తెనాలి మ్యునిసిపల్ కౌన్సిలువారు 1920 సం॥ మద్రాసు టవున్ ప్లానింగు ఆక్టు (1920 సం॥ 7 వ మద్రాసు ఆక్టు) సెక్షన్ 9 (1) క్రింద తీర్మానము ఆమోదించినారని 10 వ సెక్షన్ క్రింద ప్రచురణ చేయడమైనది.

1920 సం॥ మద్రాసు టవున్ ప్లానింగు ఆక్టులోని 9 (1) సెక్షన్ క్రింద (1920 సం॥ 7 వ మద్రాసు ఆక్టు) తెనాలి మ్యునిసిపల్ కౌన్సిలువారు నెం 3558 రు తీర్మానములో 10 వ వార్డు 5, 6, 7 బ్లాకులలోని యీ దిగువ సరిహద్దులలోని 100 ఎకరములు 37559 చ॥ అడుగులు విస్తీర్ణముగల ప్రదేశమును బుల్లెయ్య చౌదరిపేట అనే పేరుతో టవున్ ప్లానింగుస్కీము తయారు చేయుటకు నిర్ధారణచేసిరి.

ఉత్తరం:—పాలాద్రికాలువ
దక్షిణం:—బుర్రిపాలెం మెయిన్‌రోడ్డు
తూర్పు:—పాలాద్రికాలువ
పడమర:—సత్యనారాయణ పార్కు రోడ్డు నుంచి విఘ్నేశ్వరస్వామి బజారుకు తిరిగి 3-వ బ్లాకును దక్షిణపు సరిహద్దుగాను తరువాత వుత్తరముగా పాలాద్రి కాలువ వరకు 1-వ బ్లాకు పడమర సరిహద్దుగాను పోయి ఉత్తరహద్దును కలియుట.

స్కీములోని విస్తీర్ణము చూపు ప్లాను మ్యునిసిపల్ ఆఫీసులో ఆఫీసు గంటలలో తనిఖీ నిమిత్తం వుంచబడును.

మద్రాసు టవున్ ప్లానింగు ఆక్టు 17 వ సెక్షన్ క్రింద ఎవరును స్థలములో అమ్మాట గాని లేక కొనుటగాని, కట్టడములను నిర్మించుటగాని సదరు పనులకు ఏ విధమయిన కంట్రాక్టుచేయుటగాని జవాబుదారీగల అధికారియొక్కగాని కాన్సులువారి పర్మిషన్ గాని పొందనిదే ఎట్టిపనులు చేయుగూడదు.

మున్సిపల్ ఆఫీసు, తెనాలి 21—12—'43. } హెచ్. ఏ. ఖాన్, కమీషనరు.

సర్వగ్రహచికిత్సలు చేయబడును

వివరములకు ఈ 0-2-0 పోస్టేజిస్టాంపులు బంపిన తెలుపబడును. యాడికి సురయ్యశ్రేష్ఠి, నంద్యాల, కర్నూలు జి॥

1944 క్యాలెండర్లు

1944 సం॥ క్యాలెండర్లు, డెమీ 1/6 సైజు 12 షీట్లు. పండుగలు, పబ్లిక్ సెలవులు బాగా తముగా, అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి. ధర 100 కి రూ 5-4-0 వెంటనే 10% అడ్వాన్సుతో ఆర్డరుపంపవలెను. ది ఆంధ్రా ఇండస్ట్రీస్, అకివీడు (M. S. M)

ఉచితము

మా కేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు. 800/-లు గడించుకొనండి ఇది గిటురాతిపై ఆసలుబంగారంపతె నుండి తీగగాను, రేకుగాను చేయనగును. 6 తులల కేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోసులు, రెండు క్రొత్త ఉంగరాలు నాంపిలుగా పంపబడును. క్యాటలాగు పూర్తివివరాలు ఉచితము. 2(2-111)
NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

చలికాలము-ఆరోగ్యము

"నిక్సాల్" సేవించడానికి శీతకాలమే ప్రశస్తమైనది. నృత్యంగా పత్తువకలిగియుండాలనుకుంటే, ఇటీవంటే "నిక్సాల్" సేవించండి. ఇప్పుడు లభించే బౌషధాలన్నింటిలోకి, స్త్రీపురుషులకు "నిక్సాల్" దివ్యమైన బలవర్ధకౌషధము. పురుషులకు వెండిపూతగల నుభికలు, స్త్రీలకు బంగారుపూతగల నుభికలు. వెల: పెద్దస్యాట్టు రు. 8/- చిన్నస్యాట్టు రు. 3-4-0. పోస్టేజి వేరు.

మీకు అసాధారణపటుత్వం కావాలనుకుంటే "స్పెషల్

కాలిమీద
పుండ్లచే
బాధపడకుడు

జాంబక్ బాధను
పోగొట్టి గారడీలాగున
మాన్పును.

జాంబక్ బాధను యెట్లా
మాన్పినదా, వ్రణములనుంచి
రక్తము కారుట యెట్లు పోగొట్టినదా యని మీ
రాశ్చర్యపోవుదురు. మీరు చేయునదల్లా, జాంబక్
బాగుగా రాచి పైన కట్టుకట్టవలెను. జాంబక్‌లోని
శుద్ధిపర్చిన మూలికల నూనెలు త్వరగా చర్మము
లోనికి యింకును. ఈ విధముగా బాధ, మంట
త్వరగా తగ్గింపబడును.
ఏజంట్లు:— దాదా & కో., పి. టి. మద్రాసు.

ZAM-BUK
ఇందులో జంతువుల క్రొవ్వు కలియలేదు.

బహిష్టు నిలిచిపోయి
సంతాప పడుచున్న స్త్రీ

"ఆక్టిమన్" బిళ్లలు
వాడవలెను.

ఆక్టిమన్ నిరపాయకరమైనది. గుణమిచ్చును.
ఏ కారణమువల్ల నిలిచిపోయిన బహిష్టు అయి
నను, 24 గం॥లలో చక్కబడును. గత 30
యేండ్లి నుండి డాక్టర్లు వాడుచున్నారు.
నోటు:—ఈ బిళ్లలు గర్భిణీ స్త్రీలకు వాడ
గూడదు. ఇకరులకు ఒకసీసా చాలును
(ఇంగ్లండులో తయారైనది)
ఖరీదు పూర్తి మోతాదు రు. 7-8, సగం మోతాదు రు. 4-8, పి. పి. చార్జీ వేరు.

అన్నిరకాల కెమికల్ అండ్ మెకానికల్ కాంట్రా సెప్టివులు దొరకును.
స్త్రీల గర్భనిరోధానికి ఆక్సిలెక్ గర్భనిరోధి జెల్లి (ఇంగ్లండులో తయారైనది) 1-కి రు. 3-8
బయోఫోం గర్భనిరోధి చూర్ణం (ఇంగ్లండులో తయారైనది) 1-కి రు. 2-0
పోస్టేజి వేరు.

పురుషులకు రబ్బరు సాధనములు
వెరో టెక్స్ ఫ్రెంచి లెటర్సు (మేలురకము) డజన్ రు. 3-8
వెరో టెక్స్ ఫ్రెంచి లెటర్సు డజన్ రు. 2-8
థిక్ వాసబుల్ పొరగన్సు ,, రు. 7-8
లేటెక్సు అమెరికన్ టిప్సు (మేలురకం వల్సన్ మార్కు) రు. 7-8
వగైరా—రు. 1/- లోపు ఆర్డర్లకు పోస్టల్ ఆర్డరు లేని అ॥ 1½ స్టాంపులు లేని పంపును.
జాబులు యింగ్లీషులో వ్రాయండు.

VERONA TRADING CO., Davar House, Opp., Kitab Mahal 199, Hornby Road, BOMBAY 1.
స్టాకులు దొరకుచోటు: బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు

రిజిస్టర్డు

నెం. 61228 రు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి॥రు. 1-2-0 జేసరిసైజు కమలం 1-కి రు. 0-14-0
కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు జేసరిసైజు
కమలం 1కి రు. 1 కమలం 1కి అ॥12
రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లుబట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాపు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.



స్వస్తిక్ 777 వాషింగు సోప్పు
స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లి. (Reduced) వాసాల, బొంబాయి 15. సేల్సుడిపో: 21 బెరక్రీట్, జి.టి. మద్రాసు.

DOCTORS RECOMMEND
BLOOD-VITA
FOR ALL RUN-DOWN AND WASTING DISEASES
ADHYAKSHA MADHUR BABU'S
MEDICAL RESEARCH LABORATORY
P. 22, BEADON AVENUE, CALC.
8 ఔన్సు బుడ్డి 1-కి రు. 2-4, 16 ఔన్సు బుడ్డి 1-కి రు. 3-8 చొప్పున అన్నిచోట్ల దొరకును.

మైలవరం ఫిర్కాలో మలేరియా

తగు వైద్యసహాయం లేనందున పరిస్థితులు విషమిస్తున్నవి

[మా విలేఖరులవద్దనుండి]

బందరు, డిసెంబరు 21:—

బందరులోని డాక్టరు కె. వెంకట్రామశాస్త్రి యం. బి. బి. యస్. గారు మైలవరం ఫిర్కాలోని గ్రామములకు వెళ్లి జిల్లా హెల్తు ఆఫీసరుగారిని సందర్శించిన తర్వాత మా ప్రతినిధికి ఈ దిగువ సంగతులు తెలిసిరి.

మైలవరం ఫిర్కాలోని గ్రామములలో మలేరియా ప్రబలుచున్నది. దీనికితోడు కొన్నిచోట్ల జిగట విరోచనములు కూడా బయలుదేరినవి. గత 25 రోజులలో ఆ ఫిర్కాలోని కోడూరు గ్రామంలో 185 మందికి మలేరియాజ్వరవ్యాధి తగిలింది. వారిలో సుమారు 20 మంది మరణించారు. అనంతవరం గ్రామములో 100 మందికి మలేరియా తగలడం 12 మంది మరణించడం జరిగింది. జిగటవిరోచనములచే కొంతమంది మరణించారు. ఆరోగ్యపరిస్థితులు ఆరోజుకారోజు విషమిస్తున్నాయి.

11-12-1943 వ తేదీన బెజవాడ తాలూకా రైతుసంఘమువారు పై పరిస్థితులను తెలియజేస్తూ జిల్లా హెల్తుఆఫీసరుగారికి తంతి పంపిరి. ఆరోజునకా స్థానిక హెల్తు ఇన్‌స్పెక్టరుకు ఒక మెమోరాండం అందజేయబడినది. 15-12-43 న మరొక మెమోరాండం అందజేయబడినది. కాని ఆరోగ్యశాఖవారు ఎంతమాత్రము కదలలేదు. మైలవరంలోని రూరల్ డాక్టరు మందులు లేవని తన నిస్సహాయతను తెలియజేశారు. 16-12-43 తేదీన డా॥ వెంకట్రామశాస్త్రిగారు జిల్లా హెల్తు ఆఫీసరుగారిని బందరులో కల్సుకొని మైలవరం ఫిర్కాలోని ఆరోగ్యపరిస్థితులను గూర్చి చర్చించారు. హెల్తు ఆఫీసరుగారు అన్నివిషయములను విని వెంటనే ఆరోగ్యపరిస్థితులను చక్కబరచుటకై తగిన ఏర్పాట్లు చేస్తానన్నారు గాని ఇంతవరకు ఆరోగ్యశాఖ కదలలేదు. 19-12-43 సాయంత్రం డా॥ వెంకట్రామశాస్త్రిగారు జిల్లాహెల్తు ఆఫీసరుగారిని కలుసుకొని విచారించగా హెల్తు ఆఫీసరుగారు తా మింతవరకు ఏమీ చేయలేదనియు ఈ నెలాఖరుకు క్యాంపుమీద వెళ్లిచూస్తానని, ఈలోపుగా హెల్తు ఇన్‌స్పెక్టరుకు సలహా పంపుతానని చెప్పిరి. నెలాఖరదాకా ఆగితే అన్నట స్థితి విషమించుతుందిగాన వెంటనే హెల్తు ఆఫీసరుగారు అన్నటకు వెళ్లి వైద్యసహాయము చేయాలని వెంకట్రామశాస్త్రిగారు అభిప్రాయం తెలిపిరి.

భీమవరం బాలికాపహరణ కేసు

ఫిర్యాదీలకు నష్టపరిహారం

భీమవరం, డిశంబరు 22:—

1940 సం॥ ఫిబ్రవరినెలలో గొట్టుముక్కల నరసింహరాజు (రాయపరాజుగారి కుమార్లు) అను ఆయనకు వివాహము చేయుదురుద్దేశముతో చిన్న అమెరం వాస్తవ్యులు రాయపరాజు, గొట్టుముక్కల సూర్యరాజు, సత్యనారాయణరాజు గార్లున్ను, కోరుకొల్లు కాపురస్తులు గొట్టుముక్కల సుబ్బరాజు, వెంకట్రాజు గార్లున్నూ, గణపవరం ఆసామి చింతలపాటి సుబ్బరాజు అను వారున్నూ కలిసి, మూలగపాటి సుభద్రమ్మ అను 10 సం॥ క్షత్రియ బాలికను బలాత్కారముగానూ, దొంగతనముగానూ, ఎత్తుకొనిపోయి చినఅమెరంలో సదరు సుభద్రమ్మకు ఆ వెంటనే పెండ్లి తంతు అనేది ఒకటి జరిపినారనిన్ని అట్టి తంతు అనేది నిజముగా పెండ్లికానేరదనిన్ని రాయపరాజు మొదలైనవారు జరిపించిన చర్యలవలన సుభద్రమ్మకున్ను ఆమె తల్లి వెంకటసుబ్బమ్మగారికిన్ని మనస్తాపమున్ను బాధయున్ను కలిగినదనిన్ని తమ కుటుంబ మర్యాదలకు నష్టము కల్గినదనిన్ని అందుక్రింద పన్నెండువందల రూపాయలు పరిహారం ఇప్పించవలసినదనిన్నీ కోరుతూ, సదరు సుభద్రమ్మ వెంకట సుబ్బమ్మగార్లు భీమవరం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో దావా దాఖలుచేసిరి. మునసబుగారు శ్రీ ఉప్పలూరి సత్యనారాయణగారు ఈ కేసులో యిట్టి నేరస్థులకు హెచ్చరికగా నుండవలసినంతి నష్టపరిహారమును ఇప్పించతగిన వైయున్నదనిన్నీ, కాని వారుం॥ కి200 వందలు మాత్రమే గోరినందున ఆంతవరకే డిక్రీ యిస్తున్నానని చెపుతూ ప్రతివాదులు జరిపిన పెండ్లి తంతు అనే చర్యలు శాసనమ్మతమైనటువంటి వివాహతంతులు కావని తీర్పుయిస్తూ ప్రతివాదులపైన ఈ రోజున డిక్రీ ఇచ్చినారు.

రా. వేణుగోపాలరావుగారి అరెస్టు

బెజవాడ, డిశంబరు 22:—

తిరువూరుతాలూకా అధికారులు రామిరెడ్డి వేణుగోపాలరావును యుద్ధబాండులను కొనవద్దంటున్నాడనే ఆరోపణతో యీనెల 20 వ తేదీని పూటుకూరు గ్రామంలో అరెస్టుచేయించి బెజవాడ సబ్‌జైలుకు పంపించిరి.

మద్రాసులో బీద ఆంధ్రులకు సేవాసంఘం

శ్రీ నరసింహాచారిగారి హితవు

మదరాసు, డిసెంబరు 24:—

'బొంబయి తెలుగు సేవాసంఘ' ప్రముఖులు శ్రీ పల్లాన్ చక్రవర్తుల నరసింహాచార్యులుగారు నిన్న సాయంత్రం చెన్నపురి ఆంధ్రమహాసభ భవనంలో 'బొంబయి ఆంధ్రులను' గురించి వుపన్యసించారు. శ్రీ బి. ఎస్. మూర్తిగారు రధ్యక్షతన వహించారు.

శ్రీ నరసింహాచార్లుగారి వ్రసంగం

ఆచార్లుగారు క్రింది విధంగా ఉపన్యసించిరి:—

నానాజాతుల కూటమైన బొంబయిలో ఆంధ్రోద్యమ వ్యాప్తి తెలుసుకోవాలని ప్రతి ఆంధ్రాభిమానికి కుతూహలం వుంటుంది. ఆంధ్రుడు ఎక్కడకుపోయినా ఆంధ్రుడే. ఆంధ్రు లందరివిధి సుబోధకమే. అది ఆంధ్రోద్యమవ్యాప్తి. మన వుద్యమానికి పితామహుడు వేలోద్ధారకుడు. అది బొంబయిలోనే ప్రారంభమై దశదిశ లావ్యాప్తి చెంది, ఆంధ్రదేశమంతటా వెల్లివిరిసింది నేను తెలుగువాణ్ణని చెప్పుకోవటానికి సిగ్గుపడేరోజులు పోవక్కిపోతున్నాయి. ఆంధ్రులంటే అందరికీ గౌరవం కలిగింది. ఆంధ్రుల ప్రతిభను గుర్తించుతున్నారు.

మూడుకోట్లమంది తలచుకుంటే!

ఆంధ్రోద్యమమును బయలుదేరదీసినపుడు జాతి మత భేదాలు లేవు. బొంబయిలో వున్నప్పుడు విశాలాంధ్రమంతా ఒక్కటవటంగా కనిపిస్తోందని నాగేశ్వరరావుగారనేవారు. అల్లాగే ఒక తెలుగుజెండాక్రిందను నిలిచిన మన అందరికీ బ్రాహ్మణ, అబ్రాహ్మణభేదంగాని, శాఖాభేదాలుగాని వుండ నవసరం లేదు. మనలో ఉత్కృష్టమైన జాతీయత వుద్భవించవలెనంటే మన భావమందు మనకు అభిమానం, గౌరవం మిక్కుటంగావాలి. ఇప్పుడు మనరాష్ట్రంకోసం విజ్ఞప్తి చెయ్యటం, ఆందోళన గావించటం కొందరు అపహాసనచేయవచ్చు. కాని, ఆంధ్రోద్యమంతప్ప నాకెట్టి రాజకీయాలూ కనిపించటంలేదు. మనం ఇంటి వ్యాపారాన్ని ముందు శుభ్రంచుకోలేకపోతే ఇతర వ్యాపారాలకు బూనుకోవటంకంటిది కాదు. మన ప్రజలను కూడగట్టుకోవాలి. మూడుకోట్లమందీ తలచుకుంటే మూడునిముషాల్లో మనరాష్ట్రాశయం నెరవేరుతుందనే ఆశ నాకు వుంది.

మీ చెన్నపురి ఆంధ్రమహాసభ వుత్కృష్టమగు ఆశయములపై స్థాపింపబడినదని నా నమ్మకం. ఇల్లాంటిసభలు ఆదర్శప్రాయమై ప్రతిగ్రామంలోనూ ఆంధ్రసభలు బయలుదేరాలి. మద్రాసులో వున్న ఆంధ్రుల సేవకొరకై మీరొక సేవాసంఘాన్ని స్థాపించాలి. ఈసంఘం మీసభలో నొక భాగంగానుండవచ్చు. లేదా వేరుగావుండవచ్చు. మనంచేసే సేవపైనే మన రాష్ట్రం, మన సౌభాగ్యం ఆధారపడి వుంటాయి. పరరాష్ట్రమందలి ఆంధ్రులకు మీ రాదర్శప్రాయులు గావాలి.

శ్రీ బి. ఎస్. మూర్తి

అధ్యక్షులు మూర్తిగారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—

ఆచార్లుగారి ఉపన్యాసాన్నిబట్టి మనకు రాష్ట్రంలేనిలోటు బాగా కనిపిస్తోంది. దేశోద్ధారకులవంటి ప్రముఖులు 26 ఏండ్లుగా ఆంధ్రోద్యమానికి కృషిచేసియుండినా, ఆంధ్రోద్యమ మంటే అపహాసనే చేసేవారింకా లేకపోలేదు. ఆంధ్రత్వం భారతజాతీయతకు ఎప్పుడూ అడ్డురాదు. దేశానికై త్యాగం చెయ్యటంలో ఆంధ్రులు అగ్రస్థానం వహించారు. రాయలనాటినుంచీ మనకి యశస్సువుంది. విశాలమైన జాతీయతకుగాని, విశ్వమానవ వుద్ధరణకుగాని మనం వ్యతిరేకులంగాము. ఇంటగెలిచి రచ్చగెలవాలనే సంకల్పమే మనది. మన సంకల్పాన్ని కార్యరూపంలో పెట్టటానికి నిర్మాణ కార్యక్రమాన్ననుసరించాలి. ఇందుకు చెన్నపురి ఆంధ్రమహాసభవారు, ఆంధ్రమహాసభవారూగూడా నడుంకట్టుకోవాలె.

సభా కార్యదర్శి శ్రీ రామానుజరావు నాయుడుగారు బొంబయి, మద్రాసు ఆంధ్రసభలకు రెంటికీ స్థాపకులు నాగేశ్వరరావు గారేనని వారి వుద్దేశ్యానుసారముగా ఆంధ్రమహాసభను విలాపకేంద్రానికి తోడు విజ్ఞానకేంద్రంగా జేద్దా మనుకుంటూండినా ఇంతవరకు అది నెరవేరలేదనీ వచ్చే సాలకైనా అది సార్థకమవుతుందని ఆశిస్తున్నామన్నారు ఇక సేవాసంస్థ స్థాపన విషయంలో బొంబయికి ఈ సభనుంచి రాయబారం పంపిద్దామని తమ అభిప్రాయమనీ, ఇందుకు తగుచర్య తీసుకుంటామనీ చెబుతూ వుపన్యాసకులకు వందనాలు తెలిపారు.

రాజోలు విద్యార్థి సభ నిషేధం

కాకినాడ, డిసెంబరు 21:—

రాజోలులో డిసెంబరు 25,26 తేదీలలో జరుగనున్న ఉభయగోదావరిజిల్లా జాతీయ విద్యార్థి మహాసభను తూర్పుగోదావరిజిల్లా మేజస్ట్రేటుగారగు శ్రీ రాఘవేంద్రరావుగారు దేశరక్షణచట్టం 56 నిబంధనప్రకారం నిషేధించుచు 18 వ తేదీని ఉత్తరవు జారీ చేసిరి.

బహిరంగముగా గాని ప్రయివేటుగా గాని జాతీయవిద్యార్థిసంఘంవారు సమావేశములు జరుపరాదనికూడ తెలియజేసిది.



ప్రకృతి రహస్యాన్వేషణ

జ్ఞానోదయ మూదిగా మానవుడు ప్రకృతి యొక్క అనంతమైన రహస్యములను అన్వేషించుట యందు నిమగ్నుడైయున్నాడు. తమ ధైర్యదీక్షలచే శాస్త్రపరిజ్ఞానము నద్భుతముగా విస్తరింపజేసి ఐహిక సౌఖ్యమును పెంపొందించిన అసంఖ్యాకమగు స్త్రీ పురుషులకు ప్రపంచము శాశ్వతముగా ఋణపడియున్నది

జంషేడ్జీ టాటాగారు భారతజాతీయ జీవనమున కొనర్చిన అనేక మహోపకృతులలో నొకటి యేమన, పారిశ్రామిక పరిణతికిన్నీ, భారతీయ ఆర్థిక సాధన సంపత్తికిన్నీ శాస్త్ర పరిశోధన యివ్వగల చైతన్యమును సకాలమున గుర్తించుటయే

బెంగుళూరునందలి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టాటా సంస్థయొక్క స్థాపకునికిన్నీ, ఆయనయొక్క సార్థక జాతృత్వాదర్శమునకున్నూ స్మారక చిహ్నమై వెలసియున్నది. ఆ యాదర్శమునకు బద్ధులై టాటావారు విరాళార్థము ప్రత్యేకించబడిన మొత్తములను విరివిగా శాస్త్రపరిశోధనకు వినియోగపరచుచున్నారు జంషేడ్పూరు, మిరాపూరు లందలి లేబొరేటరీలకున్నూ, కాన్సరు ఆస్పత్రికిన్నీ, స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్సుకున్నూ, ఇటీవల నేషనల్ కెమికల్ లాబొరేటరీకిన్నీ ఇవ్వబడిన విరాళములు సంస్థయొక్క మూలపురుషుని యాదర్శములు నేటికిని అమలునందుండుటకు తార్కాణములు

పరిశ్రమకు పరిశోధన అగ్నికి వాయువు వంటిదను విశ్వాసముతో నడుపబడు టాటా పరిశ్రమలయం దీ క్రింది శాఖలు గలవు

ఐరన్ అండ్ స్టీల్ . నేత హైడ్రో ఎలెక్ట్రిక్ పవర్ రసాయనికములు
ఫినా ఎయిర్ ట్రాన్స్పోర్టేషన్ సబ్బులు, గ్లిసరిను పారిశ్రామిక
పెట్టబడులు హోటల్లు . సిమెంటు . ఇంజినీరింగు శాస్త్రపరిశోధన

టాటా సన్స్ లిమిటెడ్

కావలెను

నాణ్యమైన సిగరెట్లు, గొట్టంపొగాకుకు ప్రతిపట్టణము, బజారులోను ఏజంట్లు కావలెను. ఏజన్సీమరతులకొరకు వ్రాసుకొనుడు.
The Federal (India) Cig. Mfg. Co., (A.P.M) Lahore. F-2(2-85)

రోజంతా హాయిగా
వుండటానికి

మేల్కొనండి.....తొట్టిలో కూర్చుని ఆ పంపు నీటి తుంపరలలో స్నానంచేస్తూ కూని రాగాలు తీయండి. ప్రొద్దున్నే లేచి చేయాలనిపించు ఇదేగా?

అపుడు
బోస్ఫాటీ - రోజ్
సబ్బు వాడండి

చల్లని దాని నురుగు శరీరానికి ఉత్సాహము కలగజేయును. మనోహరమైనదాని సువాసన హాయిదనము కలిగించును.

బొంబాయి సోప్ ఫ్యాక్టరీ
స్థాపితం 1904
ఏజంటు: దారా పి. మోస్,
48 బందరు వీధి, జి. టి. మద్రాసు.

తే — యా — కు — క — థ — నెం. —

తేయాకు నవిమాచుట.

పాళ్లుకలుపుట ప్రారంభము

వేరువేరు తోటలనుండి ఏరి పంపిన విశిష్టమైన నమూనాలు మా ఫ్యాక్టరీ చేరగానే ప్రవీణులచేత శ్రద్ధగా పాళ్లు కలుపబడి పరీక్షించబడును. నమూనా కలగలుపు నవిమాచు వారికి తృప్తి కలిగించిన పిమ్మట పెద్ద మొత్తములు పాళ్లు గలుప నారంభింతురు.

ఈవిధముగా స్థిరమగు నాణ్యతయు, సౌరభమున్ను ఎల్లప్పుడు సాధించబడుచున్నవి.

కలగలుపు యంత్రముల నుండి తూకపు యంత్రములలోనికి గ్రమ్మరింపబడి తేయాకు యంత్రసహాయము వలననే సరియైన తూకములో పొట్లములు నింపబడి, కట్టుటకు సిద్ధముగా నుండును. ఈ క్రమ మంతయు హస్తస్పర్శ లేకయే జరుగును.

పొట్లములు కొయ్యపెట్టెలలో అమర్చబడి మా అమ్మకపు దార్ల ద్వారా భారతదేశమంతటను బట్వాడా అగుటకుగాను మా డిపోలకు చేర్చ సిద్ధముగా నుండును. త్వరలోనే మీ గృహములలో అత్యంత ప్రియకరమై నుపరిచితములగు పొట్లములను మీరు మా అమ్మకపు దార్ల ద్వారా తాజాగా కొనగలరు.

బ్రూక్ బాండ్

మూడు నక్షత్రాల

శుద్ధమైనవనస్పతి నెయ్యిలో ఆరోగ్యాని కవసరమైన ఎ బి సి. డి. విటమినులు కలవు. రుచిగానుండును. క్రొవ్వులేదు. వీజన్సీ మరతులకు వ్రాసికొనుడు:—

(T. BROS.) Agency Depot
Box No. 5515 BOMBAY.

నాణ్యమం, బరువు, చౌకధరలకు

రోషన్ సబ్బులనే తప్పక వాడుడు.

రోజ్ - ది
రాక్సి
కార్బలిక్ 36%

సోల్ యేజంటు:—
ఆర్. ఎన్. రాజన్,
43, బందరు వీధి, మద్రాసు.

ఇపుడు
గుంటూరు
సిటీ టాకీస్‌లో
ప్రదర్శింపబడు
చున్నది.

సర్వ పండితప్రశంసలు పొందిన
సంగీత చిత్రము

పహారిసన్యాల్,
రతన్ బాయి,
ప్రేమీల,
యాకూబ్
నటించిన ఫిలిం.

బుకింగు:—
హిమాలయ టాకీస్,
బెంగుళూరు సిటీ.

న్యూ గ్లోబ్ NEW GLOBE ఫోన్: 86266.

24-12-48 శుక్రవారంనుంచి రోజు సాయంత్రం 6-30, రాత్రి 9-30 Kollకు.
శుక్ర, శని, ఆది, మంగళవారాలలో మ॥ 3-30 Kollకు మ్యాటినీలు.
శనివారం ఉదయం గం 10-30 లకు ప్రత్యేకంగా ఉదయప్రదర్శనము.

మేరియు మాంటెజ్, జాన్ హోల్, సాబు
నటించిన
"WHITE SAVAGE"
రంగులచిత్రము తప్పక చూడదగినది.

రుక్మిణీదేవి భరతనాట్యం
అడయారు థియేటరు
26-12-48 తేదీ ఆదివారం సాయంత్రం 6-30 లకు
రేట్లు: రిజర్వుడు రు. 15, 10, 5 అన్‌రిజర్వుడు 3, 2, 1.
బుకింగులు: "కళాక్షేత్ర" ఆఫీసు, అడయారు.

30-12-48 సా॥ 5-45 Kollకు
సంగీత కళానిధి, టైగర్, కే. వరదాచారియర్‌గారి సంగీతకచేరి.

దీర్ఘకాలము ఉపయోగింపదగిన
"హెచ్. యం. వి." హై ఫిడెలిటి సూదులు
ఒక సూదిచేత పెక్కు రికార్డులను పాడించవచ్చును.
10 సూదులగల పాకెట్ 1-కి వెల రూ. 2/4/-

అరవ పాటలకు ప్రాధాన్యం ఇవ్వవలెను

ఇసైసభలో తీర్మానాలు

ఉద్యమ సదుద్దేశాలు - చెట్టినాడు రాజుగారి సమర్థన

మదరాసు, డిసెంబరు 23:—

తమిళ ఇసాయి సభ నిన్న సాయంకాలం టి. కె. చిదంబరనాథ మొదల్యారు అధ్యక్షతను సెంటుమేరీ హాలులో జరిగెను. అనేక మంది పెద్దలు, పాటకులు వచ్చియుండిరి.

రాబి బి పి. సంబంధం మొదల్యారు ఆహ్వాన సంఘాధ్యక్షులు స్వాగతోపన్యాసమునందు అరవపాటకాలు నీ నీ మాలందు యితర భాషల పాటలు మాటలు వుండరాదనిరి.

మదరాసు విశ్వవిద్యాలయంవారు సంగీతపు పరీక్షలకు తెలుగు భాషాజ్ఞానం అవసరమని నిర్ణయించుట సబబుగ లేదనిరి.

రాజా అన్నామలై చెట్టిగారు

రాజా సర్ అన్నామలై చెట్టిగారు సభను ప్రారంభిస్తూ యీ సంఘంయొక్క ముఖ్యోద్దేశం తమిళ సంగీతమును పాటలను అభివృద్ధి చేయుటే ననిరి. అరవ వారందరు యీ ఉద్యమమునకు తోడ్పడుట వారివిధి యనిరి. తమిళప్రజలకు యీ ఉద్యమం ప్రారంభమయినప్పటినుండి తమిళపాటలం దభిమానం ఎక్కువయిం దనిరి. ఈ ఉద్యమాని కుండిన ప్రతికూలత తగ్గుచున్నది. సర్ రాధాకృష్ణన్‌గారు నిన్న చక్కగ చెప్పినట్లు సంగీతం అనుభవసిద్ధమయినది. తమిళపాటల ఉద్యమమునందు యితర భాషల యెడలగాని కర్నాటక సంగీతము యెడలగాని ద్వేషములేదు. ఈ సభకే యితర భాషల పాటకులను ఆహ్వానించి, పాటల కార్యక్రమంలో యితర భాషల పాటలను చేర్చియున్నందున ఆనవయం స్పష్టమగుచున్నది. తమిళపాటలు తమిళ సంగీతం కవిత్వంగూడ ఉత్తమమయినవేనని యిటీవల వ్రాయబడిన గీతముల వలన యీ ఉద్యమంవలన స్పష్టమయినది సంగీతమునందు రాజకీయము లుండరాదని, సంగీతాన్ని ఉన్నత స్థానంనుండి దించరాదని, రాజకీయ ప్రయోజనాలకు సంగీతాన్ని వినియోగించుట, మోసముతో గూడి వెడ్డ ప్రచారమగునని సర్ రాధాకృష్ణనుగారు నిన్న గాయక పరిషత్తు సభయందు చెప్పియుండిరి. ఈ సంఘమునకు అట్టి యుద్దేశము లేదు. పార్టీ రాజకీయములకు సంగీతాన్ని యేపార్టీ ఉపయోగించినా రాధాకృష్ణనుగారు చెప్పిన నిందలకు అర్హమగును. తమిళ ఇసాయి ఉద్యమానికి ఆంధ్రులు ప్రతికూలత తెలుపలేదు. అరవ సంగీతాన్ని దాని చిత్తం వచ్చినట్లు అభివృద్ధి చెందుటకు వారు విడిచిపెట్టిరనిరి.

అధ్యక్షులు తమ ఉపన్యాసమునందు అరవప్రజకు అరవభాష బాగా అర్థమగును గావున అరవపాటలే అరవవారందరు పాడుటుచితమని చెప్పిరి.

సర్ షణ్ముగం సెట్టిగారు

సర్ షణ్ముఖం చెట్టిగారుపన్యసించుచు, తాను రాజగోపాలాచారిగారు యీ సభలో హాజరగుట బట్టియే యీ సంఘంలో రాజకీయ మేమీ లేదనుటకు నిదర్శనమనిరి. అరవవారు ఉద్యోగాలకై ఇంగ్లీషుచదవాలి మతవిధులకు సంస్కృతం చదవాలి, యావద్భారతీయవ్యవహారాలకు హిందీ నేర్చుకోవాలి. ఇన్ని కష్టాలలో పాటలైనా మాతృభాషయగు అరవంలో పాడుకోరాదాయనిరి.

సి. ఆర్. గారి వ్యసంగం

సి. రాజగోపాలాచారిగారుపన్యసించుచు, యీ ఉద్యమమునందు రాజకీయము లేమీ లేవనియు, అన్నామలై చెట్టిగారు తనను మోసగించలేరు. తాను చెట్టిగారిని మోసగించలే ననిరి. సభకు వచ్చినంత మాత్రమున షణ్ముగంచెట్టిగారు తాను అన్ని విషయాలందు ఏకీభవింప జాలమనిరి. భారతదేశంలో సంగీతము దైవప్రార్థనలలోను, ప్రేమ ప్రకటనలోను ముఖ్యంగా లీనమైయుంది. భక్తుడు భక్తిపారవశ్యమున పాటలో సంగీతముతో తన భావంప్రకటించును. అటువంటప్పుడు మాతృభాషలోనే ఉచ్చరించుట సహజం. త్యాగరాజుమున్నగువారు తెలుగే కీర్తనలు పాడిరి. శిక్షణవలన, పరిసర స్థితులను బట్టి, సంప్రదాయమును బట్టి భక్తి కీర్తనలుగాని, ప్రేమలేఖలనుగాని అన్యభాషలలో పాడవచ్చును, రాయవచ్చును. కాని ఎల్లకాలం అట్లు జరుగదు. మాతృభాషలో పాటలు విన్నపుడే శ్రోతలకు ఆనందంగా నుండును. ఇసాయి ఉద్యమమునకు ప్రతికూలంగా నుండిన సర్ సి. పి. రామస్వామయ్యరుగారు గూడ "శ్రోతల కర్థమయ్యే భాషలో సంగీతం వినిపించినచోగాని, దాని ప్రయోజనం బడయలేము. సంస్కృతం, తెలుగుసాహిత్యం బాగా అర్థం చేసుకుంటేగాని, సంగీతం మెచ్చుకోలేము. అర్థజ్ఞానంలేని సంగీతం కేవలం శబ్దజాలం" అని చెప్పియుండిరి.

నిర్బంధించరాదు

"పాటకచేరీల ఉద్దేశం ప్రజలను సంతోషపెట్టడం. పాటకులు చిరకాలం నుండి ఒక భాషలో పాటలు నేర్చుకొని పాడుటకు అలవాటు పడినపుడు, వారిని మార్చమని నిర్బంధించరాదు. వారు నేర్చుకొనని, పాడలేని పాటలు పాడమనరాదు. కాని పాటకులను శ్రోతలకు అన్యోన్యసహనం ఉండాలి. పాటకులమనోవాంఛలను అలవాటులే సర్వదా అధికృత కలిగియుండలేవు. బలవంతం ఎవ్వరికీ గూడదు. అన్యభాష పాటలే వినాలని శ్రోతలను నిర్బంధించరాదు. లలిత కళలలో నూతనసృష్టిని గమనించి ప్రోత్సహించకుండినచో కళయే అంతరించు నని సంగీతశాస్త్రజ్ఞులు గుర్తించాలి. అరవదేశంలో అరవపాటలే ప్రోత్సహించాలి." అని రాజగోపాలాచారిగారు తెలిపిరి.

తీర్మానాలు

మదరాసు రేడియోవారు నూటికి 40 వంతు అరవపాటలు, 40 వంతు తెలుగు పాటలు, మిగిలినవి యితర భాషల పాటలకు వినియోగించాలనియు, తిరుచునాపల్లి రేడియోలో నూటికి 80 అరవం 20 యితర భాషపాట లుండాలని తీర్మానించబడెను. అరవదేశం పాటకచేరీలలో ప్రార్థన మంగళం అరవభాషలో విధిగనుండి, మధ్య ఎక్కువ పాటలు అరవంలోనుండి, తక్కువ భాగం యితరపాట లుండవచ్చుననియు, పాటకచేరీ అరవంలో జరిగిందనే భావం శ్రోతలకు కలుగజేయా లనియు తీర్మానించబడెను.

మదరాసు విశ్వవిద్యాలయంవారు నూటికి 40 వంతైనా అరవపాటలు నేర్పాలని తీర్మానించబడెను.

ఈ వారపు చిత్రాలు

తెలుగు:

వెల్లింగ్టన్—"కృష్ణప్రేమ"

హిందీ:

సాగర్—"నజ్‌మ"
పారగన్—"నాకర్"
స్టార్—"కిస్‌మెట్"
సెలెక్టు—"గోత్రీ"
ప్రభాత్—"నై - కహానీ"
సరస్వతి—"జంగిల్ ప్రిన్‌సెస్"

అరవం:

బ్రాడ్వే—"అరుంధతి"
క్రౌన్—"మంగమ్మ శపథం"
గెయిటీ—"హరిశ్చంద్ర"

ఇంగ్లీషు:

రాక్సీ—Who Done it?
వెస్టు ఎండ్—Always in My Heart
న్యూగ్లోబ్—White Savage
న్యూఎల్‌ఫిన్‌స్టన్—Mr. Lucky
మినర్వా—My Gal Sal
కాసినో—Hello, Frisco, Hello
కినిమా సెంట్రల్—Adventures of Captain Marvel
సన్—Court Dancer

కులశేఖరపట్నం దొమ్మికేసు

ఫెడరలుకోర్టులో అపీలు

న్యూఢిల్లీ, డిశంబరు 23:—

రాజగోపాలన్, కాశీరాజన్ అనువారికి తిరునల్వేలి సెషన్సుజడ్జి యొసగిన మరణశిక్షను మదరాసు హైకోర్టు ఖాయపరచినందున వారిపుడు ఫెడరలుకోర్టులో అపీలు దాఖలుచేసియున్నారు.

1942 సెప్టెంబరు 20 వ తేదీని కులశేఖరపట్నం ఉప్పు ఫ్యాక్టరీని జన సమూహం దాడి గావించినపుడు పోలీసు అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు లోన్ అనునతనిని హత్య చేసినట్లు ముద్దాయిలపై నేరారోపణ చేయబడెను.

ఉద్యోగుల మార్పు

మద్రాసు, డిశంబరు 25:—

ఎం. శేషాద్రి ఐ. సి. ఎస్. కర్నూలు జిల్లాకలక్టరు 8 నెలలు సెలవొసంగబడిరి. వి. సా. ఆర్. సి. రతోగారు వారిస్థానే నియమింపబడిరి.

జి. కొండయ్యగారు డిప్టీకలక్టరు 2 నెలలు సెలవొసంగబడిరి. ఎ. ఎస్. రాజయ్యరు తాత్కాలికముగ కర్నూలు గుంటూరు జనరలు మ్యూటీ డిప్టీకలక్టరుగ నియమింపబడిరి అక్కడున్న డి. రామమూర్తిగారు గుంటూరు ట్రజరీ డిప్టీకలక్టరుగ మార్చబడిరి. ఎస్. రాజారావునాయుడుగారు, చిత్తూరు జిల్లా కలక్టరువద్ద పెర్సనలు అసిస్టెంటుగ నియమింపబడిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసంబరు 24:— 1-0 గం.

పవరను 1-కి	(తోకు ధర)	49-10-0
పవరను 1-కి	(చిల్లర ధర)	49-12-0
పెట్లా బంగారు	(తులం)	72 0-0
గోల్డు మూసా తు 1-కి		72.4-0
సీమ వెండి తులము 100-కి	(రేడీ)	115-8-0
వెండి తులం 1-కి		1-2-9

మద్రాసుకు క్రిస్టమస్ కానుక
బాంబేటాకీస్‌వారి
కిస్ మెట్
అశోక్ కుమార్
ముంతాజ్ శాంతి
నటించిన ఫిలిం.
ఇపుడు 24-వ వారం జరుగుచున్నది.
స్టార్ టాకీస్
ఇక కొన్ని ప్రదర్శనములు మాత్రమే చూపబడును.
ఇపుడే త్వరపడుడు.
రాబోవు మార్పు:—న్యూథియేటర్సువారి
"కాశీనాథ్"

బ్రహ్మాండమైన
క్రిస్మసు వారము
7-వ వారము
మూచి ఆనందించండి.
కృష్ణప్రేమ
వెల్లింగ్టనులో
పట్టణములో
అత్యుత్తమ చిత్రము.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్రాదికి

ఇపుడు ప్రదర్శింప బడుచున్న స్థలములు
ప్ర - భా - త్
మద్రాస్ & బెంగుళూరుసిటీ
ప్రభాత్‌వారి
నేకహాని
రోజ్, జైరత్, నంద్రేకర్, ప్యారిమ్ బెనర్జి
నటించిన ఫిలిం
డైరెక్షన్: డి. డి. కశ్యప్, కథ: కే. ఏ. అబ్బాస్.

శ్రీ జగదీశ్ ఫిలిమ్స్‌వారి నాల్గవ చిత్రము
"తాసిల్దార్"
—: తారాగణము :—

వై. వి. రావు	భానుమతి
నారాయణరావు	కమలాకొట్నీస్
బలిజేపల్లి	రాజరత్నం (కాకినాడ)

రంగస్వామి, నటేశయ్య, దుగ్గరాల సత్యనారాయణ, (పురుష - పర్వతాలు), విజయవర్మ, (అంధగాయకుడు)
మొదలగు సుప్రసిద్ధులు.

దర్శకత్వము: వై. వి. రావు. రచన: బలిజేపల్లి, స్టూడియో: న్యూటోన.

బుకింగులకు:—శ్రీ జగదీశ్ ఫిలిమ్స్,
4-14, ఆర్మీస్‌రోడ్, కీరుపాకం, మద్రాసు.

ఆంధ్రదేశంలో విడుదల-జనవరి 5-వ తేది!

కథ, పాటలు, మాటలు:
సముద్రాల రాఘవాచార్య.

అహోబిల నారసింహుడు సామాన్య మానవరూపంతో కొండల్లో, లోయల్లో, గుహల్లో ఆడినఆటలు, పాడినపాటలు, సల్పినక్రీడలు, చేసిన ప్రణయలీలలు యీ మహోజ్వల చిత్రములో చూడండి.

తమిళనాడు టాకీస్ వారి
చెంచులక్ష్మి
దర్శకుడు- ఎస్. సౌందరరాజన్

తారాగణం:

నాగయ్య	లంక సత్యం
నారాయణరావు	ఋష్యేంద్రమణి
కమలా కొట్నీస్	గరుడాచారి

Produced by: Tamilnadu Talkies, MOUNT ROAD, MADRAS.
Distributors for Andhra: Chamria Talkie Distributors, BEZWADA.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.